శ్రీ ర స్తు.

జగద్గురు శ్రీశ్రీశ్రీ విశ్వనాథావధూతాయనమః

శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి బోధామృతము

# నిర్గుణోపాసన



రచయిత:


శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి ప్రియశిష్యుడు,

ఉభయభాషా ప్రవీణ

లింగాల సూర్యనారాయణ

శ్రీ ర స్తు.

జగద్గురు శ్రీశ్రీశ్రీ విశ్వనాథావధూతాయనమః

## శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి బోధామృతము

# నిర్గుణోపాసన




ర చ యి త :

శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి ప్రియశిష్యుడు,

ఉభయభాషా ప్రవీణ

**లింగాల సూర్యనారాయణ**



ప్రకాశకులు :

శ్రీ ఘుడియారం భాస్కరమూర్తి, B. A., L. I. C.

ప్రథమ ముద్రణ :

**1982**



అన్నిహక్కులు ప్రకాశకులవి.


వెల రు. **2-50**


Scanned with CamScanner

రచయిత జననము :- శ్రీ పరాభవ నామ సం॥ర మార్గశిర
శుద్ధ చతుర్దశీ గురువారము ది. 29–11–1906 తేదీ

స్వేచ్ఛానందనాథ దీక్షానామక శ్రీ సుబ్రహ్మణ్య
మహర్షి కృపా కటాక్ష ప్రాప్తి :-
శ్రీ విక్రమ నామ సం॥ర పుష్య శుద్ధ పంచమీ
గురువారం సూర్యోదయాది ఘ॥ ౧-౩౦ వి॥లకు
ది. 2-1-1941 తేదీ గోదావరీతీరము-రాజమండ్రి.

గ్రంథరచన ప్రారంభము :- 12-7-1977.

గ్రంథ ముద్రణము :- 1982.

గ్రంథప్రాప్తి స్థానము :
ఘడియారం భాస్కరమూర్తి, B. A.,
ఎల్. ఐ. సి. ఆఫ్ ఇండియా,
డివిజనల్ ఆఫీసు,
ఎక్కౌంట్సు డిపార్టుమెంటు,
హైదరాబాదు.
Pin. : 500 463

Scanned with CamScanner

# రచయిత తొలి పలుకులు

శ్రీ సుబ్రహ్మణ్యమహర్షి మానవరూపము దాల్చిన యుపనిషత్సారము. శ్రీవారు గృహస్థాశ్రమము శీవిగా పాలించిన రాజయోగి. నిరంతర తపోదీక్షచే అనుక్షణము శ్రీ సీతారామ సాక్షాత్కారముల నందుచు నమ్మిన భక్తులకు అట్టి సాక్షాత్కారములు కల్గించిన మహా తపస్వి. మద్రాసులో పట్టపగలు తమ నామాంకమున పరాశక్తిని మూడవ నేత్రమునుచూపిన శంకరావతారులగు శ్రీశ్రీశ్రీ విశ్వనాధావధూత స్వాములవారి శిష్యులు. అందుచే అద్భుత శక్తులు వీరికి కల్గెను. కలియుగమున 20 వ శతాబ్దములో అద్భుత మహిమలతో శిష్యులను ముగ్ధులను చేసిన గృహస్థ కల్పతరువు శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి. వీరిజీవితమే ఒక యాధ్యాత్మిక సాగరము.

నేను రచించిన శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి చరిత్ర, శ్రీరామదర్శనము, శ్రీ సుబ్రహ్మణ్యమహర్షి బోధామృతము (సగుణోపాసన) అను గ్రంథములను హైదరాబాదు ఎండోమెంట్సు కమీషనరు శ్రీ కె. పురుషోత్తంనాయుడు I. A. S. గారు పరిశీలించి 12-7-1977 తేదీని శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి బోధించిన నిర్గుణోపాసన ఉన్న యెడల ప్రకటించెదమని నాకు స్వయముగా వారు వ్రాసియున్నారు.

మఱియు శ్రీ కమీషనరుగారు L. Dis. J. I. 77911/76 dt. 22-8-1977 నెంబరున పై మూడు గ్రంథములను అప్రూవు చేసి ఆంధ్రప్రదేశమందలి అన్ని దేవస్థానములలో ప్రచార మగునట్లు ఆర్డర్లు ఇచ్చియున్నారు. 12-7-1977 తేదీని శ్రీ కమీషనరుగారు నాకు వ్రాసిన లేఖను పురస్కరించుకొని మా గురుచక్రవర్తి బోధించిన నిర్గుణోపాసన విషయములను సులభశైలిలో ప్రశ్న - సమాధాన రూపములో గ్రంథస్థము గావించితిని, నా గ్రంథమును భక్తి శ్రద్ధలతో సమీక్షించి శ్రీ ఘుడియారం భాస్కరమూర్తి B. A. L. I. C. గారు ఈ గ్రంథమును ముద్రించి వెలుగులోనికి దెచ్చుట లోకమునకు శ్రేయస్కరమని తమ యుత్సాహము ను వెలిబుచ్చిరి.

భాస్కరమూర్తిగారి వంశీయులు సదాచారసంపత్తితో గూడిన వైదిక కర్మ నిష్ఠాపరులు. వీరి ప్రపితామహులు శ్రీ పాపావధానులుగారు. వేదపండితులు. వీరి పితామహులు శ్రీ వెంకట్రామశాస్త్రిగారు. భాగవతోత్తములు. గోసేవ, భాగవతపఠనము వారి దైనందిన కార్యక్రమము. శ్రీ వెంకట్రామశాస్త్రిగారి ధర్మపత్ని పేరమ్మగారు. ఈమె అతిథి - అభ్యాగతిసేవానిరతురాలు. ఈమె 1938 సం॥రములో శ్రీ సుబ్రహ్మణ్యమహర్షి శిష్యురాలయ్యెను. ఈమె దత్త పుత్రులైన శ్రీ ఘుడియారం సూర్యనారాయణమూర్తిగారు 1940 సం॥రం లో శ్రీ సుబ్రహ్మణ్యమహర్షికి శిష్యులై గురుభక్తి

పరాయణులై యుండెడివారు. శ్రీ సూర్యనారాయణమూర్తి గారి జ్యేష్ఠపుత్రులైన భాస్కరమూర్తిగారు తమ జనకులు గావించు గురుసేవ శ్రీరామభక్తి గమనించి 1953 సం॥రం లో మహేంద్రవాడ వెళ్ళియుండిరి. క్రీ॥ శ॥ 1886 సం॥రము నుండి 1949 సం॥రం వఱకును 63 సం॥రములు అహర్నిశలు నిర్విరామముగా తపస్సు గావించిన పీఠమగుటచే ఆపీఠమందు కేంద్రీకృతమైయున్న యాధ్యాత్మిక విజ్ఞానవాహిని శ్రీ భాస్కరమూర్తిగారిలో ప్రవహించి కొన్ని దివ్యానుభూతులు కలుగజొచ్చెను. 1960 సం॥రం॥లో జరిగిన శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి శతజయంత్యుత్సవములలో శ్రీ భాస్కరమూర్తి గారును, వీరి ధర్మపత్ని చి॥ సౌ॥ వెంకటసూర్యకాంతం గారును శ్రీ సీతారామకళ్యాణము మహావైభవముగా జరుపుకొనిరి.

శ్రీ మహర్షి దివ్యశక్తి శ్రీ కందర్ప సూర్యనారాయణ గారిలో ప్రవేశించెను. శ్రీ సూర్యనారాయణ గారి కృపా కటాక్షము భాస్కరమూర్తిగారికి లభించెను. ప్రతి సం॥రమును మేము గావించు శ్రీ గురుజయంతి కార్యరంగములలో మాతో సహకరించుచు మా ప్రచారోద్యమమునకు వీరు దోహద మొసగుచునే యున్నారు. ఈ నిర్గుణోపాసన గ్రంథమును ముద్రించి వెలుగుబాటలు చూపుటకై విరాళములు సేకరించి నా రచన సార్థక మొనరించిన శ్రీ భాస్కరమూర్తి గారు ప్రశంసనీయులు. వారిసంకల్పము పవిత్రమైనది. ఈ

గ్రంథమును ముద్రించుటకు సర్వహక్కులు శ్రీ ఘడియారం భాస్కరమూర్తిగారికి యిందుమూలముగా సంక్రమింపజేయు చున్నాను.

శ్రీ రాజరాజేశ్వరీదేవియు. శ్రీ సీతారాములును ఇలువేల్పులై శ్రీ భాస్కరమూర్తిగారి కుటుంబమును, వారి పరివారమును సర్వదా సకల శుభముల నొసంగి రక్షించుచుండుగాక.

ఈ గ్రంథముపై అమూల్య సందేశములిచ్చిన శ్రీ కందర్ప సూర్యనారాయణగారికిని, శ్రీ కుందుర్తి వేంకటనరసయ్య పాకయాజిగారికిని, శ్రీ మునుకుట్ల శేషయ్యశాస్త్రి గారికిని నా కృతజ్ఞతాంజలి.

ఈ గ్రంథమును సకాలములో సర్వాంగ సుందరముగా ముద్రించుటకు సహకరించిన శ్రీ వేంకటేశ్వర ప్రింటింగ్ వర్క్సు తణుకు వారికి ధన్యవాదములు.

రచయిత

లింగాల సూర్యనారాయణ

Scanned with CamScanner

## డాక్టరు కందర్ప సూర్యనారాయణ సమర్పించు

# పుష్పాంజలి.

భగవత్తత్త్వము అతి నిగూఢమైనది. మనస్సునకు, వాక్కునకు అతీతమైనది. "అవాఙ్మానస గోచరము" అని వర్ణింపబడెను. అయితే అది శూన్యమా? కాదు. దానిని పట్టలేక శూన్యవాదులు శూన్యమనిరి. అనంతమయిన యింత బ్రహ్మాండము శూన్యములోనుండి ఎట్లు వచ్చును? How can Something come out of nothing? అని అడిగినాడు వివేకానందుడు. కనుక అది పూర్ణమే. అట్టి పరిపూర్ణ పరబ్రహ్మముయొక్క ఏకాంశముచే ఈ చరాచర జగత్తు అంతయు నిలిచియున్నదని గీతాప్రవచనము. ప్రతిమానవుడు దానిని పట్టవచ్చును, పొందవచ్చును. దానిని పొందుటయెట్లో ఈ గ్రంథరాజము విపులముగా వ్యక్తీకరించుచున్నది,

శ్రీ శ్రీ శ్రీ సుబ్రహ్మణ్యమహర్షి సగుణ - నిర్గుణోపాసనలయందు అసమాన ప్రజ్ఞాధురంధరులు. సవ్యసాచివలె సగుణసాకారభక్తి బోధించునపుడు ప్రహ్లాద నారదులవలె పులకితగాత్రులై యున్నపుడు భాగవత లక్షణములన్నియు శ్రీవారియందు గోచరించును. శుద్ధ నిర్గుణ నిరంజన నిర్వికార పరబ్రహ్మతత్త్వము బోధించునపుడు కేవలము విహంగమార్గమున పరమహంసవలె విహరింతురు. శ్రీ లింగాల సూర్యనారాయణగారు మహర్షులవారి సేవలో అతి సన్ని

హితముగా భక్తిప్రపత్తులతో మెలగుచు వారివలన ఉపాసనారహస్యములను గ్రహించి మిక్కిలి శ్రద్ధాభక్తులతో వానినాచరించి తరించిన ధన్యజీవులు. వారి జీవితరంగములు మహర్షులవారి బోధామృతముతోను, గ్రంధరచనలతోను, బోధనలతోను, ఉపన్యాసములతోను, నిత్యానుష్ఠానములతోను ఆధ్యాత్మిక చైతన్య విలసితములై యొప్పుచుండును. మహర్షులవారి జ్ఞానరాశిని ఇతరులకు పంచియిచ్చుట రచయితల ధ్యేయము.

ఈ గ్రంధము శ్రీ భగవద్గీతా సందేశానుసారముగా గురుశిష్య సంవాదరూపమున వ్రాయబడినది. శ్రీ సూర్యనారాయణగారు శ్రీ గురుదేవులను ప్రశ్నించుటయును శ్రీ వారు సమాధానము లిచ్చుటయు చూడగా సకలోపనిషత్సారము ఇందు పొందుపరచబడినది. జిజ్ఞాసువులగు ముముక్షుజనాళికి ఇది ఒక యమూల్యమైన కానుక.

శ్రీ మహర్షుల సేవాభాగ్యమునే ఇంకను ఎన్నియో వసంతములు శ్రీ సూర్యనారాయణగారికిని, వారిద్వారా మనకును కలుగజేయ శ్రీ రామచంద్ర సద్గురు పరమాత్మను ప్రార్థించుచున్నాను.

సర్వేజనాస్సుఖినోభవంతు

ఇట్లు

మండపేట, తూ॥ గో॥ జిల్లా.

శ్రీ సుబ్రహ్మణ్యమహర్షి ధర్మప్రచార సంఘాధ్యక్షుడు,

కందర్ప సూర్యనారాయణ, B. A.

Scanned with CamScanner

# శ్రీ సుబ్రహ్మణ్య మహర్షుల బోధామృతమునందు

## నిర్గుణోపాసన

లోకములో ధర్మము, భక్తి, జ్ఞానములు నశించి అధర్మము, నాస్తికత్వము, అజ్ఞానము పెచ్చు పెరిగినపుడు భగవానుడు తాను ధర్మము నుద్ధరించుటకు అవతరింతునని గీతలో సెలవిచ్చియున్నాడు. ఒకవేళ తాను స్వయముగ నవతరింపకుండిన దన విభూతులలో నొకరి నవతరింప జేయును. వారే యీలోకమునగురువులై ధర్మమును ప్రవర్తింపజేయుచుందురు. అట్టివారికి మనకువలె నీలోకము ప్రతిబంధకము కాదు. వారునిత్యముక్తులే. వారి ప్రారబ్ధముస్వేచ్ఛాప్రారబ్ధము మిగిలినవారందఱిది పరేచ్ఛాప్రారబ్ధము. స్వేచ్ఛాప్రారబ్ధము బాధింపదు. వారు సంతోషముతో ననుభవించెదరు. వారు తమ సాధనవలనను, ప్రబోధమువలనను, రచనలవలనను లోకము నుద్ధరించినంతవఱకు ఉద్ధరించి శరీరమును జాలించెదరు. అవసరమైనచో శిష్యుల నుద్ధరించుటకు మరల మరల వచ్చుచునే యుందురు. నదిని దాటించువాడు అందఱిని నది కావలయొడ్డున దింపును. అందఱును వారి వారి నెలవులకు వెడలిపోవుదురు. నావికుడు మరల వెనుకకు వచ్చును. ఇంకొందఱ నెక్కించుకొని ఆవలకు దాటించును. అట్లే ఉత్తమ గురువులందఱును. ఉభయ భాషాప్రవీణ - శ్రీ లింగాల సూర్యనారాయణగారి సద్గురువు శ్రీశ్రీశ్రీ రెడ్డి వెంకటసుబ్రహ్మణ్యమహర్షులవారు. శుక్లయజుశ్శాఖా బ్రాహ్మణులు.

Scanned with CamScanner

వారు కేవలము అవతారమనవలెను. 28 మే 1960 సం॥రం॥ తేదీని మహేంద్రవాడలో జరిగిన సుబ్రహ్మణ్యమహర్షులవారి శతజయంత్యుత్సవములకు వెడలితిని. వారి ధర్మపత్ని శ్రీమతి బాపనాంబగారిని దర్శించితిని, అప్పుడుగూడ అచట కొన్ని మహిమలు జరిగినవి. అట్టి సద్గురువులవద్ద సేవచేసి వారివద్ద ఉపాసనారహస్యముల నన్నిటినో తెలిసికొని తాము అనుష్ఠించుటయేగాక సోదర శిష్యులును, లోకమందలి భక్తులును బాగుపడుటకై సద్గురు బోధలను సరళశైలిలో గురుశిష్య సంవాదరూపమున వ్రాసి ప్రకటించుచుండిన శ్రీ సూర్యనారాయణగారు ధన్యులు. వారి గురుభక్తి అపారము, అమోఘము. వారింకను వారిగురుదేవుల బోధలను, వారొసంగిన రహస్యములను ప్రకటించి లోకులకందఱకు నుపకారమొనర్పగలరని ఆశించుచున్నాను.

మహామండలేశ్వర్ భాగవతచరితవ్యాస్
శ్రీరామశరణ్
కుందుర్తి వేంకటనరసయ్యపాకయాజి
బుద్దాం (పోష్టు) గుంటూరుజిల్లా.

# శ్రీ సద్గురు వాసుదేవాయనమః

శ్రీ సుబ్రహ్మణ్యమహర్షి మా వంశమువారికి ఆధ్యాత్మిక గురువులై యున్నారు. మా గురు చక్రవర్తి అనేక కోట్ల సంఖ్యలో శ్రీరామతారక పరబ్రహ్మ మంత్రోపాసన చేసి శ్రీ సీతారామచంద్రుల కన్నులారా గాంచుచు నైవేద్యాదులు ఆరగింపజేసిన మహాతపస్వి. నేను 1926 సం॥రం॥ నుండి శ్రీవారి పాదసేవకుడనైతిని. శ్రీవారి శిష్యవాత్సల్యము అద్వితీయము. వీరిబోధలు సగుణ - నిర్గుణ - శుద్ధనిర్గుణ తత్త్వములరాశియై సంసారబద్ధులగువారి హృదయసీమల యందు అమృతవాహినులై ప్రవహించి తాపత్రయాగ్ని చల్లార్చినవి.

ఇట్టి లోకోత్తర మహిమాన్వితులగు శ్రీ సుబ్రహ్మణ్య మహర్షులవారి పరిపూర్ణానుగ్రహమునకు పాత్రుడై శ్రీ గురు పరంపరాధర్మములను సర్వతోముఖముగా లోకమున కంద జేయుచున్న చిరంజీవి లింగాల సూర్యనారాయణ కృషి ప్రశంసనీయము. శ్రీ జగద్గురు శృంగేరీ పీఠాధిపతుల యొక్కయు, శ్రీ జగద్గురు కంచికామకోటి పీఠాధిపతుల యొక్కయు, ఇండియా ప్రసిడెంటు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ మున్నగు ప్రముఖులయొక్కయు ప్రశంసల నందు కొని, శ్రీ సుబ్రహ్మణ్యమహర్షుల వారి నిర్గుణోపాసనా రహస్యములను సులభశైలిలో, ప్రశ్న - సమాధాన రూపములో లోకమునకందజేసిన చి॥ సూర్యనారాయణ ధన్యజీవి. ఇతడు

ఇంకను అనేక గ్రంథములు రచించి నవీన ప్రపంచమునకు ఆధ్యాత్మిక సేవ చేయుటకు, సంపూర్ణారోగ్య భాగ్యములిచ్చి శ్రీ సీతారాములు సర్వదా కాపాడుచుందురుగాక.

ఇట్లు

దు వ్వ }
24-11-78 }

శ్రీ గురుపాద సేవకుడు
మునుకుట్ల శేషయ్యశాస్త్రి

Scanned with CamScanner

ఓం నమో భగవతే సుబ్రహ్మణ్య మహాదేవాయ

# శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి బోధామృతము

## నిర్గుణోపాసన

శ్రీ సద్గురు పరంపరాస్తుతిః

1. ఓం నమో భగవతే అవ్యక్త
గురు పాదారవిందాభ్యాం నమః

2. ఓం నమో భగవతే శ్రీ మహావిష్ణు
గురు పాదారవిందాభ్యాం నమః

3. ఓం నమో భగవతే చతుర్ముఖ
గురు పాదారవిందాభ్యాం నమః

4. ఓం నమో భగవతే మరీచిబ్రహ్మ
గురు పాదారవిందాభ్యాం నమః

5. ఓం నమో భగవతే కశ్యపబ్రహ్మ
గురు పాదారవిందాభ్యాం నమః

6. ఓం నమో భగవతే సూర్యదేవ
గురు పాదారవిందాభ్యాం నమః

7. ఓం నమో భగవతే యాజ్ఞవల్క్య
గురు పాదారవిందాభ్యాం నమః

8. ఓం నమో భగవతే జనక
గురు పాదారవిందాభ్యాం నమః

9. ఓం నమో భగవతే శుకయోగీంద్ర
గురు పాదారవిందాభ్యాం నమః

Scanned with CamScanner

10. ఓం నమో భగవతే సాందీప

గురు పాదారవిందాభ్యాం నమః

11. ఓం నమో భగవతే శ్రీకృష్ణ

గురు పాదారవిందాభ్యాం నమః

12. ఓం నమో భగవతే శ్రీధర

గురు పాదారవిందాభ్యాం నమః

13. ఓం నమో భగవతే శ్రీవేమన

గురు పాదారవిందాభ్యాం నమః

14. ఓం నమో భగవతే తిరువేంగళ

గురు పాదారవిందాభ్యాం నమః

15. ఓం నమో భగవతే చెన్న

గురు పాదారవిందాభ్యాం నమః

16. ఓం నమో భగవతే భీమ

గురు పాదారవిందాభ్యాం నమః

17 ఓం నమో భగవతే అప్పయదీక్షిత

గురు పాదారవిందాభ్యాం నమః

18. ఓం నమో భగవతే పరశురామపంతుల నారసింహ

గురు పాదారవిందాభ్యాం నమః

19. ఓం నమో భగవతే సుందరరామ

గురు పాదారవిందాభ్యాం నమః

20. ఓం నమో భగవతే సీతారామస్వామి

గురు పాదారవిందాభ్యాం నమః

Scanned with CamScanner

21. ఓం నమో భగవతే శివరామదీక్షిత
గురు పాదారవిందాభ్యాం నమః

22. ఓం నమోభగవతే మంత్రదీక్షాగురు పాపయశాస్త్రి
గురు పాదారవిందాభ్యాం నమః

23. ఓం నమోభగవతే యోగగురు శ్రీవిశ్వనాథావధూత
గురు పాదారవిందాభ్యాం నమః

24. ఓం నమో భగవతే అస్మత్కారణగురు శ్రీ వెంకట
సుబ్రహ్మణ్య నామక శ్రీశ్రీశ్రీ స్వేచ్ఛానందనాథ
దీక్షానామక గురుపాదారవిందాభ్యాం నమః

శ్లో॥ అవ్యక్త దేశికారంభాం శ్రీకృష్ణ గురుమధ్యమాం।
అస్మదాచార్య పర్యంతాం వందే గురుపరంపరాం॥

శ్లో॥ పాపయార్య! నమస్తుభ్యం। పాపారణ్యదవానల।
విశ్వనాథ! నమస్తుభ్యం। విశ్వరూపాయ తేనమః 1

లోచనాంతరవాసాయ। లోకజ్ఞప్తి కళాత్మక!
జ్ఞప్తిసాక్షి స్వరూపాయ। నేత్రవాసాయ తేనమః॥ 2

దృగంతర నివాసాయ। దృశ్యప్రతిపలాత్మకా
దృగ్దృశ్యాతీతరూపాయ। నేత్రవాసాయతే నమః 3

సూక్ష్మమార్గ నివాసాయ। శుద్ధబ్రహ్మస్వరూపక!
సుప్రకాశ స్వరూపాయ। నేత్రవాసాయతే నమః 4

మంగళం దృగ్రూపాయ। మంగళం దృశ్యరూపక।
దృగ్దృశ్యాతీతరూపాయ। శుద్ధరూపాయతే నమః

Scanned with CamScanner

## జగద్గురు విశ్వనాథావధూత స్వామి స్తుతి.

సీ॥ భారతీయుల ఘనత కాపాడదలచి ।
ఆదిశంకరమూర్తియే అవతరింప ।
విశ్వనాథావధూతగా వినుతిసేయు ।
భాగ్యమబ్బుట బహు తపః ఫలముగాదె !

గీ॥ రాజయోగము మెరయ మద్రాసునందు
పార్వతిని నంకమున జూపి ప్రబలినట్టి
విశ్వనాథావధూత మా వినుతులంది
సిరులనొసగుచు మమ్ము రక్షించుగాక॥

## శ్రీ సుబ్రహ్మణ్యమహర్షి గురు స్తుతి.

శ్లో॥ భస్మోద్భాసితదేహకాంతిమమలం సుస్మేరవక్త్రాంబుజం
చిన్ముద్రాభయహస్తదీప్త మనిశం కైవల్యదీక్షాపరం
బాహాంబాసహితం ప్రభావకలితం శ్రీశంకరస్వామినం
సుబ్రహ్మణ్యగురూత్తమం హృదిముదా సేవే సదా పావనం

గీ॥ ముక్తికామిని యెవ్వాని మ్రోల నిలిచి
హాససువిలాసగరిమ లాస్యంబు సలుపు
అట్టివాడవు నీవకావా ! మహాత్మ !
పరమపుణ్యా ! సుబ్రహ్మణ్య గురువరేణ్య !

ఓం నమో భగవతే సుబ్రహ్మణ్య మహాదేవాయ

# శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి బోధామృతము

## నిర్గుణోపాసన

శ్లో॥ గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః
గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్పరంబ్రహ్మ
తస్మై శ్రీ గురవేనమః॥

శ్లో॥ గుకారశ్చాంధకారస్తు । రుకార స్తన్నిరోధకృత్
అంధకారవినాశిత్వా ద్గురురిత్యభిధీయతే॥

శ్లో॥ గుకారశ్చ గుణాతీతో రూపాతీతో రుకారకః
గుణరూప విహీనత్వాత్ గురురిత్యభిధీయతే॥
ఓం నమో భగవతే శ్రీ స్వేచ్ఛానందనాథసద్గురు
పరబ్రహ్మణేనమః॥

శ్లో॥ యః పృథ్వీభరవారణాయ దివిజైస్సంప్రార్థిత
శ్చిన్మయః।
సంజాతః పృథివీతలే రఘుకులే మాయామనుష్యోఽ
వ్యయః।
నిశ్చక్రం హతిరాక్షసః పునరగాద్బ్రహ్మత్వమాద్యం
స్థిరాం।
కీర్తింపాపహరాం విధాయజగతాం తం జానకీశంభజే॥

Scanned with CamScanner

శ్లో॥ విశ్వోద్భవ స్థితిలయాదిషు హేతుమేకం ।
మాయాశ్రయం విగతమాయ మచింత్యమూర్తిం ।
ఆనందసాంద్రమమలం నిజబోధరూపం ।
సీతాపతిం విదితతత్త్వమహం నమామి॥

శ్లో॥ పురారిగిరిసంభూతా శ్రీరామార్ణవసంగతా ।
అధ్యాత్మరామగంగేయం పునాతి భువనత్రయం॥

శా॥ శ్రీమద్దివ్యపదాంఘ్రి పద్మములు సంసేవించుచున్
భక్తిచే
ధీమంతుండగు నాంజనేయుని నసద్దేహేంద్రియాతీతచి
ద్భామానందుడవీన నేనని కృపన్ బోధించు శ్రీజానకీ
రామబ్రహ్మము నంతరంగమున నారాధింతు
నశ్రాంతమున్.

సీ॥ తన రజోగుణముచేఁ - దనరంగ నే దేవి
గల్పించు నఖిలలోకముల నెల్ల ।
దన సత్త్వగుణముచే - నొనరంగ నేకొమ్మ
పోషించునీ సర్వభూతములను ।
దన తమోగుణముచేఁ - దగనే విధూమణి
జగముల నెల్ల సం - క్షయముఁ జేయుఁ ।
దా శుద్ధసత్త్వ ప్రధాననై యే రామ
రామాంకమ ననజస్రము వసించు ।

గీ॥ నట్టి భువనైకమాత దయాసమేత।
సద్గుణవ్రాత నిర్మలస్వాంతపూత।
భక్తజన మానసోద్యాన పారిజాత।
సీత కరుణించి నన్ను రక్షించుగాత।

మ॥ తనరంగాయముచేత రామచరణ ద్వంద్వైక దాస్యంబు హె
చ్చిన భక్తిం దగువాక్కుచే ననిశమున్ శ్రీరామ నామ ప్రకీ
ర్తనముం జిత్తముచేత రామ పరతత్త్వధ్యానముం జేయు శ్రీ
హనుమంతున్ సముపాశ్రయింతు మదభీష్టార్థంబు సిద్ధింపగన్॥

మా గురు చక్రవర్తి శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి మానవరూపముదాల్చిన యుపనిషత్సారము. సంసారబద్ధులగువారి హృదయసీమలయందు గురువరేణ్యుని సగుణ, నిర్గుణ, శుద్ధనిర్గుణ తత్త్వోపదేశములు అమృతవాహినులై ప్రవహించి తాపత్రయాగ్ని చల్లార్చినవి. ద్వైతము, అద్వైతము, శుద్ధాద్వైతము అనునవి మహర్షి వ్యక్తిత్వమున సమ్మేళనమొందినవి. ఈగురుమూర్తియే యొకయాధ్యాత్మిక సాగరమగుటచే వీరి బోధామృతములు గృహస్థులగు ముముక్షువులకు రసాయనములు. శ్రీ గురుదేవుని దివ్య

బోధలు లోకమునకు అమూల్య సందేశములు. శ్రీ మహర్షులవారు ధ్యాన తపోదీక్షాదులు ముగించుకొని యోగసమాధినుండి మేల్కాంచి బ్రహ్మానందచిత్తులై గురుపీఠము నలంకరించియుండిరి. గురువర్యుల బోధామృతమును గ్రోలుచుండగా నాకు గల్గిన సందేహములను శ్రీవారి కెరింగించితిని. శ్రీవారు ప్రసన్నచిత్తులై యనుగ్రహించిన సందేశముల నిందు పొందుపరచితిని. శిష్యుడైన లింగాల సూర్యనారాయణ ప్రశ్నించుటయును, శ్రీ సుబ్రహ్మణ్య మహర్షులవారు సందేహనివృత్తి చెప్పుటయును ఈ గ్రంథమున పొందుపఱచబడినవి

శిష్యుడు :- నేను చేయుచున్న సుందరకాండ పారాయణ ఫలముగా తమ దివ్యపాదారవింద సేవ నాకీజన్మలో లభించినది. తమ సేవాభాగ్యము లభించిన ప్రారంభదశలో మిమ్ములను పవిత్ర బ్రాహ్మణ వంశమందు జన్మించిన కర్మయోగిగామాత్రమే తెలిసికొనగల్గితిని. తాము అనుగ్రహించిన సగుణోపాసన, సగుణారాధనలు నాలో జీర్ణమైన కొలదిరోజులకే నాశరీరమందలి ప్రతిరక్తకణమందును, ఒక నూతనాధ్యాత్మిక శక్తి తాండవమాడసాగెను. నా పూర్వజన్మ తపఃఫలముగా తమ పాదరేణువు సోకినంతనే శ్రీరామచంద్రుని దివ్యసందర్శనము లభించినది. నీలమేఘచ్ఛాయ దేహకాంతితోను, తామర రేకులవంటి విశాల నేత్రములతోను, విశాలమైన వక్షఃస్థలముతోను ఉపయుంచుచున్న

సూర్యకాంతితో సమానమైన కాంతిగల స్వర్ణకుండలముల తోను, తీర్చిదిద్దిన నాసికతోను, రత్నఖచిత సువర్ణకిరీటము తోను, చక్కని చెక్కిళ్ళతోను, ఆజానుబాహువులతోను, మెఱపు కాంతులను మరపించు దివ్య పీతాంబరములతోను. వనమాలతోను, మహాసుగంధలిప్తాంగముతోను, జ్ఞానముద్ర తోను గూడినపరమ శాంతమూర్తియగు శ్రీరామచంద్ర ప్రభువు చిరునవ్వుతో నాధ్యాన నిష్ఠలో దర్శనమిచ్చెను. నాజన్మ ఇప్పటికి సార్థకమైనది. తాము గావించిన శ్రీరామ రామరామ అను మంత్రోపదేశముచే దివ్యానుభూతులు కల్గుచున్నవి. దశరథరాముడొక్కడేగదా! శ్రీ+రామ+ రామ అనువానికి ఆధ్యాత్మిక రహస్యమెఱిగింప వేడెదను.

శ్రీమహర్షి :- నాయనా! నీగురుసేవా ఫలితముగా నీకీ ప్రశ్న కలిగినది. వినుము బ్రహ్మేంద్రాది దేవతల చేతను, ముని శ్రేష్ఠులచేతను, చరాచరరూప చైతన్య ప్రాణులచేతను సేవింపబడునది. శ్రియతే ఇతి శ్రీః, జగ జ్జనని సీతామహాలక్ష్మి మరియు శ్రు=శ్రవణే అనుధాతు నిష్పత్తిచేత "చేతనకృతంకించిదపి ప్రార్థనారూప విజ్ఞాపనం భగవంతం శ్రీరామం శ్రావణి ఇతి శ్రీః"

చైతన్యము గల్గిన ప్రాణులు గావించిన విజ్ఞాపన రూపమైన ప్రార్థనను శ్రీరామచంద్ర ప్రభువునకు వినిపించు నది. లేదా స్వయం శృణోతి ఇతి శ్రీః

భక్తులు గావించు ప్రార్థనను ఆదరముతో స్వయముగా వినునది శ్రీః. లక్ష్మీదేవియే రామావతారములో సీతగా అవతరించినది. శ్రీరామ సాన్నిధ్యముచే సృష్టి కార్యములను నిర్వహించు మూల ప్రకృతి సీత.

మరియు రామనామములు మూడింటిలో మొదటి రామనామ వాచ్యుడు దశరథ పుత్రుడు సగుణ రాముడు. ద్వితీయ రామనామ వాచ్యుడు నిర్గుణుడు ఆత్మారాముడు. తృతీయ రామనామ వాచ్యుడు నిరావరణ పరిపూర్ణ శుద్ధ నిర్గుణ పరబ్రహ్మ స్వరూపుడైన రాముడు.

"క్షరస్సర్వాణి భూతాని కూటస్థోఽక్షర ఉచ్యతే ।
ఉత్తమః పురుష స్త్వన్యః పరమాత్మే త్యుదాహృతః।

అనగా సగుణ, నిర్గుణ, శుద్ధనిర్గుణ తత్త్వస్వరూపమై సనాతనమైయొప్పు శుద్ధాద్వైతమే మన గురుపరంపర మన కొసంగిన విజ్ఞాన భిక్ష.

శిష్యుడు :- మహర్షి చంద్రా! మనము గావించు ప్రతి కర్మ కాండలో " బ్రహ్మకర్మ సమారభే " అని సంకల్పము చేయుదుముగదా ! మనము గావించు కర్మ బ్రహ్మకర్మ ఎట్లగును ?

మహర్షి :- శ్లో॥ బ్రహ్మార్పణం బ్రహ్మహవిః బ్రహ్మాగ్నౌ
బ్రహ్మణాహుతమ్।బ్రహ్మైవతేన గంతవ్యం
బ్రహ్మకర్మ సమాధినా॥

గీత 4 అధ్యా. 24 శ్లో॥

హోత (హోమముచేయువాడు) హవిస్సు, అగ్నియు, యజ్ఞోపకరణములు, అంతయు పరమాత్మ భావనగాజేయువాని కర్మయు బ్రహ్మమే యగుచున్నది.

శిష్యుడు :- దేశికేంద్రా! నేను సంధ్యావందనము చేయునపుడు ఆచమనముచేయుచు కేశవాయస్వాహా, నారాయణాయస్వాహా, మాధవాయస్వాహా అని మూడుసార్లు జలమును గ్రోలుచున్నాను. స్వాహా అను పదము అగ్నిలో హోమము చేయునపుడు మాత్రమే ఉపయోగింపవలెను గాని నీరు త్రాగుచు స్వాహా యనుట ఎట్లు పొసగును?

మహర్షి :- వత్సా! ఈ శరీరమే ఒక క్షేత్రము. ఈ క్షేత్రమందు పరమేశ్వరుడు వైశ్వానర రూపముతో నున్నాడు.

శ్లో॥ అహంవైశ్వానరోభూత్వా ప్రాణినాందేహమాశ్రితః।
ప్రాణాపాన సమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్॥

గీత 15 అధ్యా. 14 శ్లో॥

నేను వైశ్వానరుడను పేరుగల జఠరాగ్నినై సకల ప్రాణుల శరీరములయందును ప్రవేశించి జఠరాగ్నిని ప్రజ్వలింపజేయు ప్రాణాపాన వాయువులతో జేరి భక్ష్యము, భోజ్యము, లేహ్యము, చోష్యము అను పేర్లుగల నాల్గు విధములైన యాహారమును పచనము చేయుచున్నాను.

1. భక్ష్యము :– దంతములచే కొరికి తినునది.

2. భోజ్యము :– నాలుకతో మాత్రము భుజించెడు క్షీరాన్నాదులు.

3. లేహ్యము :– నాలుకతో చప్పరించి తినెడు పచ్చడి మొ॥నవి.

4. చోష్యము – నాలుకతో చప్పరించకనే భుజించెడు క్షీరము మొ॥

ఏదేని భుజించు సమయమున శరీరమును క్షేత్రముగాను, ఆత్మను భగవంతునిగాను భావనచేసి పరమేశ్వరునకు నైవేద్యము చేయునట్లు భావించవలయును. అట్టి కర్మ బ్రహ్మకర్మ యనిపించుకొనును.

1. కేశవాయ స్వాహా :– అనగా బ్రహ్మ, విష్ణు, శివాత్మక తేజో రూపియగు అగ్నియందు ఆహుతిచేయుట. (నిర్గుణము)

2. నారాయణాయస్వాహా :— జ్ఞానస్వరూపియగు వైశ్వానరాగ్నియందు హోమము చేయుట. (నిర్గుణము)

3. మాధవాయస్వాహా :— మాయకు భర్తయగు పరమేశ్వరాంశయగు వైశ్వానరాగ్నియందు హోమము చేయుట. (నిర్గుణము)

ప్రతి మంత్రమునకును "ప్రాణాయామేవినియోగః" సంకల్పము చేయవలసియున్నది. కావున జలముచే మూడు సార్లు తడిపిన హృదయ గ్రంధి నాడులు ప్రాణాయామము నకు తగిన పరిపక్వస్థితిలోనుండును. అపుడు ప్రాణాయామము చేయవలెను.

తక్కిన యిరువదియొక్క నామములకును సగుణ నిర్గుణార్థములు గలవు.

4. గోవిందాయనమః :— దుష్టశిక్షణ, శిష్టరక్షణలకు భూమియందు అవతరించినవానికి నమస్కారము. ఇది సగుణబ్రహ్మ వాచకము.

5. విష్ణవేనమః :— సర్వత్రవ్యాపించియుండు శుద్ధ నిర్గుణ పరబ్రహ్మమునకు నమస్కారము (నిర్గుణము)

6. మధుసూదనాయనమః :— మధువను రాక్షసుని చంపిన పరమేశ్వరునకు నమస్కారము. (సగుణము)

7. త్రివిక్రమాయనమః :— బలిబంధన కాలమందు మూడులోకములను మూడు అడుగులచే ఆక్రమించినవాడు. (సగుణము)

8. వామనాయనమః:- వామన రూపముతో హ్రస్వ రూప విశ్వరూపములు చూపినవానికి నమస్కారము. (సగుణ నిర్గుణములు)

9. శ్రీధరాయనమః:- లక్ష్మీదేవిని ధరించిన నారాయణునికి నమస్కారము. (సగుణము)

10. హృషీకేశాయనమః:- ఇంద్రియములకు అధిపతియగు నక్షర స్వరూపునికి నమస్కారము. (నిర్గుణము)

11. పద్మనాభాయనమః:- పద్మము నాభియందు గల విష్ణువునకు నమస్కారము. (సగుణము)

12. దామోదరాయనమః:- వనమాల ఉదరమందు గలవానికి నమస్కారము. (సగుణము)

13. సంకర్షణాయనమః:- కామక్రోధాది శత్రువులను సంహరించువానికి నమస్కారము. (నిర్గుణము)

14. వాసుదేవాయనమః:- జగత్తులు ఇతనియందు వసించియుండును కావున వాసుదేవుడయ్యెను. ఆ పరమాత్మకు నమస్కారము. (నిర్గుణము)

15. ప్రద్యుమ్నాయనమః:- మిక్కిలి బలముగల నిర్గుణ పరబ్రహ్మమునకు నమస్కారము. సకలలోకములను పరబ్రహ్మము భరించుచుండును. (నిర్గుణము)

16. అనిరుద్ధాయనమః:- ఎవనిచేతను నిరోధింపబడనివానికి నమస్కారము. (నిర్గుణము)

పరమాత్మ త్రికాలాబాధ్యము.

17. పురుషోత్తమాయనమః :- క్షరము అక్షరముల కంటె అతీతమైన పురుషోత్తమునికి నమస్కారము (నిర్గుణము)

శ్లో॥ క్షరస్సర్వాణి భూతాని కూటస్థోఽక్షర
ఉచ్యతే ।। ఉత్తమః పురుషస్త్వన్య॥
గీత. 15 అధ్యా. 16, 17 శ్లో॥

18. అధోక్షజాయనమః :- జితేంద్రియములకు ప్రత్యక్షమగువానికి నమస్కారము. (సగుణము నిర్గుణము)

19. నారసింహాయనమః :- నరసింహాకృతిదాల్చిన వానికి నమస్కారము. (సగుణము)

20. అచ్యుతాయనమః :- నాశములేని పరమాత్మకు నమస్కారము. (నిర్గుణము)

21. జనార్దనాయనమః :- సముద్రమధ్యమందున్న జనుల నడి రాక్షసులను సంహరించినవానికి నమస్కారము. (సగుణము)

22. ఉపేంద్రాయనమః :- ఇంద్రలోకమునకు ఉపరి భాగముననుండువానికి నమస్కారము. (సగుణము)

23. హరయేనమః :- అజ్ఞానమును హరించువానికి నమస్కారము. (నిర్గుణము)

24. శ్రీకృష్ణాయనమః :- త్రిగుణాత్మకమైన మూలప్రకృతితో సర్వము చేయువానికి నమస్కారము (నిర్గుణము)

ఇరువదినాల్గు తత్త్వములకు ఇరువదినాల్గు నామములు పంచభూతములు 5. శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములు 5

కర్మేంద్రియములు 5. జ్ఞానేంద్రియములు 5. మనోబుద్ధి చిత్తాహంకారములు 4. మొత్తము ఇరువదినాల్గు తత్త్వములు. ఈవిధముగా తెలిసికొని చేయు కర్మకు బ్రహ్మ కర్మ అని పేరు.

శిష్యుడు :- గురుపుంగవా! మంత్రము జపించుటకు ముందు 1. ఋషి 2. ఛందస్సు 3. దేవత 4. బీజము 5. శక్తి 6. కీలకము. అంగన్యాసము కరన్యాసము ఎందుకు చెప్పవలెను ?

మహర్షి :- మంత్రము ఎవనిచే నేర్పబడుచుండునో అతనిని ఋషియని చెప్పుదురు. ఋషి = ఋ = గత్వా = జ్ఞానపారమును పొందువాడు. 1. జ్ఞానముయొక్క పారమును పొందినవాడు ఋషి. 2. ఛందస్సు అనగా సంతోష పెట్టునది. ఛందయతి = ఆహ్లాదయతి ఛందః ఏది ఛందోబద్ధమై యుండునో దానికి ఛందస్సు అనిపేరు. 3. దేవత = మంత్రమునకు ఏది అధిదేవతయో. దానికి దేవత అనిపేరు. 4 మంత్రమునకు ఏది మూలమో అది బీజ మనబడును. 5 దాని మహిమ ఏది గలదో దానికి శక్తి అనిపేరు. 6 మంత్రముయొక్క రహస్య మేదియో దానికికీలకము అనిపేరు

అధిదేవతను ప్రాణమనియు ఋషి మొదలగు షడంగములు నేత్రములు కర్ణములు మొ॥నవి ఇంద్రియములనియు గ్రహించవలెను. మంత్రము మాత్రము ఉండి ఋష్యాదులు లేనిచో ప్రాణము మాత్రము ఉండి ఇంద్రియాదులు లేని

వానివలె నుండును. ఇంద్రియములును మనస్సును మంచి స్థితిలో నున్నపుడే జీవాత్మకు ప్రయోజనము.

అంగన్యాస కరన్యాసములకు గూడ విశేషార్థము గలదు. న్యాసమనగా స్థాపన చేయుట. ప్రత్యంగమందును ఇష్టదేవతాశక్తిని స్థాపించి జపించిన మంత్రసిద్ధితో పాటు దేవతా సాక్షాత్కారము కల్గును.

శతృవులు ప్రవేశింపకుండుటకు సైన్యము ఏలాగున దిగ్బంధనము చేయునో ఆలాగుననే విఘ్నదేవతలు ప్రవేశించి భంగపఱచకుండగ మహర్షులు మంత్రానుష్ఠానమును ఇట్లు విశదీకరించిరి. అందుచేతనే ఆచమనము చేసిన వెంటనే "ఉత్తిష్టంతు భూతపిశాచాః। ఏతే భూమిభారకాః। ఏతే షామవిరోధేన బ్రహ్మకర్మ సమారభే.

నేను తపస్సు చేయుచోటునుండి అదృశ్య రూపముగా నున్న భూత ప్రేత పిశాచాదులు లేచిపోవుగాక. ఇవి భూమికి భారమును కల్గించునవి. వీని సంచారమునకు భిన్నము లేకుండగ బ్రహ్మకర్మ చేయుదునని భావము.

శిష్యుడు :- మహర్షిచంద్రా ! మానవులకు ఎప్పటికైనను మరణము తప్పదుగదా ! జీవుడనగా నేమో స్పష్టముగా తెలియకున్నది. మహర్షులు పర్వతగుహాలలో జేరి ఏకాంతముగా తపోనిష్ఠాదులు గావించుటకు కారణమేమి ?

మహర్షి :- కుమారా! వినుము.

శ్లో॥ శరీరం యదవాప్నోతి యచ్చాప్యుత్క్రామతీశ్వరః।
గృహీత్వైతాని సంయాతి వాయుర్గంధానివాశయాత్॥

భగవద్గీత 5 అ. 9 శ్లో॥

వాయువు పుష్పములు - అగరవత్తులు మొదలగు వానిని అచటనే విడిచి అందలి పరిమళ పరమాణువులను ఎట్లు తీసికొనిపోవుచున్నదో! అట్లే దేహేంద్రియములకు ప్రభువైన జీవుడు దేహమును అచ్చటనే వదలి మనస్సు మొదలైన యింద్రియములతో మరియొక దేహమును పొందు చున్నాడు. జీవుడు దేహాంతరము నొందు స్థితికే జీవ యాత్ర అనిపేరు. పరిమళ పరమాణువులు కాన్పించనట్లే జీవుడు కాన్పించడు. జీవుని యధార్థస్థితిని తెలిసికొనుటకే మునులు పర్వతగుహాలలో తపస్సు చేసికొనుచుందురు.

శిష్యుడు :- దయాసాగరా! మరణమన నేమో తెల్పి దేహాంతరమునొందు జీవుని స్థితిని ఎరిగింప వేడెదను?

మహర్షి :- స్థూలశరీరము ఇరువది యేడు తత్త్వము లతో గూడియుండును.

పంచమహాభూతములు :- 5

పృధివ్యాపస్తేజోవాయుగాకాశములు.

పంచకర్మేంద్రియములు :- 5

వాక్ పాణి పాదపాయూపస్థలు.

Scanned with CamScanner

పంచజ్ఞానేంద్రియములు :-

త్వక్ చక్షు శ్రోత్రజిహ్వాఘ్రాణములు 5

పంచప్రాణములు :-

ప్రాణ-అపాన-వ్యాన-ఉదాన-సమాన వాయువులు 5

అంతఃకరణ చతుష్టయము :-

మనోబుద్ధిచిత్తాహంకారములు 4

అవిద్య - కామము - కర్మ. 3

స్థూలశరీరము 27 తత్త్వములతో కూడియుండును 27

స్థూలపంచమహాభూతములును, స్థూలపంచకర్మేంద్రియములును, నశించుటకే మృత్యువు అనిపేరు. తక్కిన పదునేడు తత్త్వములతో గూడినదే సూక్ష్మ శరీరము. మృత్యువునందు ప్రాణియొక్క సర్వనాశము జరుగదు. పుష్పములలోని పరిమళ పరమాణువులు బాహ్యమునకు గోచరించని విధముగానే సూక్ష్మశరీరము చర్మచక్షువులకు గోచరముగాదు. సూక్ష్మశరీరమే తాను గావించిన కర్మ సంస్కారములను బట్టి మఱియొక స్థూల దేహము నొందుచుండును.

శిష్యుడు :- దేశికేంద్రా! ప్రాణమనగా గాలిగదా! ప్రాణము పోవుటయనగా గాలి శరీరభాగములనుండి బయటికి పోవుచున్నట్లు అవసానదశలో ప్రత్యక్షముగా కాన్పించుచున్నది గదా! మరణానంతరము శేషపదార్థముండునని సెలవిచ్చితిరే. అది యెట్లు నమ్మవచ్చును.

మహర్షి :- కుమారా! వినుము. మరణమనగా గాలిపోవుటయే అయినచో బాలురు ఆడుకొను కాలిబంతిలో గాలికొట్టినచో ఆడుటకు పనికివచ్చును. గాలి తీసివేసినచో చప్పబడి ఆడుటకు పనికిరాకుండును. దేహి యందలి ప్రాణము గాలియే యైనచో బంతిలో గాలికొట్టినట్లు ప్రయత్నించిన దేహము లేచి సంచరించదు. కావున ప్రాణమనగా గాలివలె కాన్పించును. అది గాలి కాదు. చైతన్యశక్తితో గూడిన హంసస్వరూపము. అందుచేతనే అనుభవజ్ఞులు మరణించువానినిజూచి హంస లేచిపోవుచున్నదందురు.

శిష్యుడు :- అమృతస్వరూపా! తమ బోధలో ఎప్పటికప్పుడే నూతనాధ్యాత్మిక చైతన్యము తాండవించుచున్నది. పెద్దలు "హంస-హంస" అని పల్కుచుందురు. కాని హంస తత్త్వమేదియో బోధింప వేడెదను.

మహర్షి :- వత్సా! నీవు నదికి స్నానమునకు వెళ్ళి ఎంతవరకు ప్రమాదము కలుగదో అంతవఱకును జలములోనికి దిగుము. కంఠము దాటి జలము ముక్కులలో ప్రవేశించినచో జీవికి ప్రమాదము వాటిల్లును. అదియే హంసస్థానము. ప్రకృతి పురుషాత్మకంబగు హంసయొక్క వాస్తవ స్వరూపము తెలియనిదే బుద్ధిచలనము నశించదు. హంస తత్త్వము తెలిసినయెడల ప్రాణవాయువు, బుద్ధి, మనస్సుస్థిరత్వము నొందును. హకార సంజ్ఞ కలవాడు ఆత్మ. శక్తికి సకారమనిపేరు. ప్రకృతియే తాను అనెడి

అభేదస్ఫురణతో గూడియుండుటకే హంసస్వరూపుడని పేరు. హంసచక్రమున ఎనిమిది దిక్కులయందును ఎనిమిది రేకు లుండును. పాలతో గలిసిన నీటిని హంస వేరుచేసి పాలనే త్రాగినట్లు హంసతత్త్వము సిద్ధినొందినవాడు నిస్సారమైన ప్రపంచమును ప్రపంచ విలక్షణుడైన పరమాత్మనుండి విభజింపజాలును.

శిష్యుడు :- హంసతత్త్వమును ప్రాచీనకాలమున ఎవరికి ఎవరు ఎట్లు బోధించిరో వివరింపప్రార్థన.

మహర్షి :- ప్రాచీన కాలమున శంకరుడు పార్వతికి బోధించిన హంసతత్త్వ రహస్యమును సనత్కుమారుడు గౌతమ మహర్షికిట్లు ఉపదేశించెను. దీనికి హంస ఋషి। అవ్యక్తాగాయత్రీ ఛందస్సు। పరమహంస దేవత। అహం బీజం। సః శక్తిః। సోహం కీలకము। ఈహంసకు అగ్నియు చంద్రుడును రెండు రెక్కలు। ఓంకారము శిరస్సు। ఓందువు నేత్రము। ముఖము రుద్రుడు। రుద్రాణి (పరాశక్తి) పాద ములు। కాలము అగ్ని బాహువులు। హంస సంచరించు అష్టదళముల యందును ఎనిమిది వృత్తులు పుట్టుచుండును. హంస తూర్పుదళమున సంచరించునపుడు పుణ్యకార్యముల యందు దీక్ష. ఆగ్నేయ దళమున నిద్రాలస్యాదులు. దక్షిణ దిక్కున క్రూరమతి. నైరుతి దళమున పాపబుద్ధి. వరుణదిక్కున క్రీడాసక్తి, వాయవ్యమున గమనాదిబుద్ధి. ఉత్తరదిక్కున రతిప్రీతి. ఈశాన్య దిక్కునందు ద్రవ్య

సంపాదనాసక్తి. మధ్యయందు వైరాగ్యము. కేసరమందు జాగ్రదవస్థ, కర్ణికయందు స్వప్నము. లింగమందు సుషుప్తి పద్మత్యాగ సమయమున తురీయావస్థ, హంసనాదమందు లీనమగునపుడు తురీయాతీతమనియు, ఉన్మతియనియు, వ్యవహారము కల్గును. ఎనిమిది దళములుగల పద్మమునకు నూటయిరువదియైను చిన్న రేకులుండును. దీనికే సహస్రారమని పేరు. షడ్భావవికారములులేని పరమాత్మకును, కేవల జడాత్మకమగు ప్రకృతికిని వేరువేరుగా కర్తృత్వ భోక్తృత్వములు మొదలైన స్వభావములుగల సంసారములేదు. కనుక హకార సంజ్ఞగల యాత్మ స్వశక్తియైన సకారసంజ్ఞగల ప్రకృతితో గలసి యుండుటవలన కల్గిన యాత్మయే తాను అభేదస్ఫురణచేత చేరినవాడై హంస స్వరూపమగు శబళబ్రహ్మమగును. అట్టి యా శబళబ్రహ్మము తొమ్మిది వాకిళ్ళుగల శరీరమనెడు పట్టణమందు ప్రవేశించి ఇంద్రియములతోడను, ప్రాణములతోడను, మనస్సుతోడను, గూడినవాడై పంజరమందు సంచరించుచున్న పక్షివలె బయలువెడలుటకు ఉపాయంబు తెలియక అనేక విధములైన సుఖదుఃఖములను అనుభవించుచు క్రీడించుచుండును. మరియు ఏసమయమందు హంస సహస్రారమును విడుచునో ఆసమయమందు అఖండ సచ్చిదానందమందు ఐక్యమగును. హంస స్వరూపుడే జీవుడు. ద్వితీయ రామనామ పదవాచ్యుడే జీవుడు. లోకమంతయు రామమయమైయున్నదని మహర్షులు గుర్తించిరి.

శిష్యుడు :- గురుదేవా! అంతా రామమయం. ఈ జగమంతా రామమయం! అండాండంబులు పిండాండంబులు బ్రహ్మాండ బులు బ్రహ్మలు మొదలుగ అంతా రామమయం. అని పాడుచుందురుగదా! ఈవిషయమును అనుభవ పూర్వకముగా తెలిసికొనుట యెట్లు?

మహర్షి :- కుమారా! వినుము.

శ్లో॥ రాకారేణ బహిర్యాతి మకారేణ విశేత్ పునః
రామరామేతి సచ్ఛబ్దో జీవో జపతి సర్వదా॥

అనగా రాకారముచేత శ్వాసబయటికి వచ్చుటయును మకారముచేత లోనికి ప్రవేశించుటయును జరుగుచున్నది. చరాచర ప్రాణికోటియంతయును ఉచ్ఛ్వాస నిశ్శ్వాసములపై ఆధారపడియున్నది. మనకు తెలియకుండగనే రామ-రామ అను మంత్రజపము సాగిపోవుచున్నది. జీవుడు శరీరమను క్షేత్రమును కాపాడుచు క్షేత్రజ్ఞుడై అజపాగాయత్రిని సర్వకాలసర్వావస్థలయందును జపించుచునే యున్నాడు.

గాయత్రి = అనగా గానముచేయువానిని రక్షించు మంత్రము. జీవుడు లేనిచో దేహము శవమగును. జీవుడే దేవుడు. ఇతడేఅక్షరుడు. ద్వితీయ రామనామపదవాచ్యుడు. ఈ కారణములచే "అంతా రామమయం" అని అనుభవజ్ఞులు చెప్పుదురు. హంసయే జీవుడు. జీవుడే ప్రాణము.

హంస తత్త్వముయొక్క వాస్తవరూపము తెలియనిదే బుద్ధిచలనము నశించదు. హంసమంత్రము నిష్ఠతో జపించిన చో స్వచ్ఛమైన తెల్లని దేహముతోను, ఎఱ్ఱని ముక్కు ఎఱ్ఱని కాళ్ళతోను హంసరూపము దర్శనమైనచో హంస మంత్రము సిద్ధించినట్లు తెలిసికొనవలెను.

శిష్యుడు :- క్షేత్రము-క్షేత్రజ్ఞుడు. వీని లక్షణము లెట్టివి ?

మహర్షి :- క్షేత్రలక్షణములు వినుము.

శ్లో॥ మహాభూతాన్యహంకారో బుద్ధిరవ్యక్తమేవచ
ఇంద్రియాణి దశైకంచ పంచచేంద్రియ గోచరాః
ఇచ్ఛాద్వేషస్సుఖం దుఃఖం సంఘాతశ్చేతనా ధృతిః
ఏతత్ క్షేత్రం సమాసేన సవికారముదాహృతం।

భగవద్గీత 13 అధ్యా 6, 7 శ్లో॥

పంచమహాభూతములు, అహంకారము, బుద్ధి, మూల ప్రకృతి, త్వక్కు, చక్షువు, శ్రోత్రము, జిహ్వ, ఆఘ్రాణము, అను జ్ఞానేంద్రియము లైదును, వాక్కు, పాణి, పాదము, పాయువు, ఉపస్థము, అనెడు కర్మేంద్రియము లైదును, మనస్సు, జ్ఞానేంద్రియములకు గోచరములగు శబ్దము, స్పర్శము, రూపము, రసము, గంధము అను ఆకాశాది పంచ మహాభూతముల గుణము లైదును, ఇచ్ఛ, ద్వేషము, సుఖము దుఃఖము, జ్ఞానస్వరూపమగు తెలివి,

Scanned with CamScanner

ర్యము, అనువానియొక్క సమూహమే క్షేత్రము, అనగా శరీరము క్షేత్రము - జడమైనది. క్షేత్రజ్ఞుడు చైతన్య స్వరూపుడు. క్షేత్రము నశించునది. క్షేత్రజ్ఞుడు శాశ్వతుడు

శిష్యుడు :- దేశికేంద్రా! ప్రాణమనగా కేవలము గాలిమాత్రమే కాదనియు, చైతన్యశక్తితో గూడిన వాయు స్వరూపమనియు అర్థమైనది. ఎక్కువ శ్రమపడినపుడు శరీరము అలసట చెందుటయును, శ్రమ తగ్గినపుడు సుఖమును అనుభవములో నున్నవి. దీనికి కారణమేమి?

మహర్షి :- కుమారా! వినుము. మానవునియొక్క ఆయుస్సు శ్వాసపై ఆధారపడియుండును. ఎక్కువ శ్వాస ఖర్చు అయినయెడల త్వరగా మరణము సంభవించుటయు, శ్వాస తక్కువ ఖర్చు అయినయెడల మానవుడు ఎక్కువ కాలము జీవించుటయు జరుగుచుండును గమనింపుము.

| శ్వాస | బయటికి వెడలునది | లోపలప్రవేశించునది | బయట నష్టమగునది |
|---|---|---|---|
| | అం॥లు | అం॥లు | అం॥లు |
| 1 సాధారణముగా మాట్లాడునపుడు | 12 | 8 | 4 |
| 2 నడచునపుడు | 16 | 8 | 8 |
| 3 చేతిపనులు చేయునపుడు | 20 | 10 | 10 |
| 4 వివాదపడునపుడు | 24 | 12 | 12 |
| 5 నిద్రపోవునపుడు | 48 | 30 | 18 |

| | | | |
|---|---|---|---|
| 6 పరుగెత్తునపుడు | 54 | 27 | 27 |
| 7 సంభోగకాలమున | 64 | 24 | 40 |

శ్వాస ఎంత ఎక్కువగా ఖర్చు అయిన అంతత్వరగా మానవుడు చనిపోవును. అందుచేతనే భగవద్గీతలో "మౌనం చైవాస్మి గుహ్యానాం" 10 అధ్యా. 38 శ్లో॥ రహస్యములలో నేను మౌనమును అని గీతాచార్యుడు ప్రబోధించెను. కావుననే మహర్షులు పర్వత గుహాలలో ఏకాంతముగాను, మౌనముగాను సమాధి నిష్ఠలో నుందురు.

శిష్యుడు :- హంస శరీర క్షేత్రమందు ఎట్లు ప్రయాణించుచుండును.

మహర్షి :- హంససంచారమును వినుము.

| చక్రము | శ్వాస సంఖ్య | కాలము | దేవుడు |
|---|---|---|---|
| 1 మూలాధారము | 600 | గం. 0_40 ని॥ | గణపతి |
| 2 స్వాధిష్ఠానము | 6000 | గం. 6_40 ని॥ | బ్రహ్మ |
| 3 మణిపూరకము | 6000 | గం. 6-40 ని। | విష్ణువు |
| 4 అనాహతము | 6000 | గం. 6-40 ని॥ | రుద్రుడు |
| 5 విశుద్ధము | 1000 | గం. 1-6-40 సె॥ | జీవుడు |
| 6 ఆజ్ఞాచక్రము | 1000 | గం. 1-6_40 సె॥ | సదాశివుడు |
| 7 సహస్రారము | 1000 | గం. 1-6-40 సె॥ | గురు పరమాత్మ |
| యోగము | 21600 | 24 గంటలు | |

60 శ్వాసక్రియలు జరిగినపిమ్మట దానికి ప్రాణమని పేరు. ఆరు ప్రాణములైన యెడల ఒక గడియ అగును. అట్టి గడియలు 60 అయినచో ఒక రాత్రింబగలు అగును.

శ్వాసలు 60 × ప్రాణము 6 × ఘ 60 = 21600

ఈలెక్క ప్రకారము 21600 సార్లు ఉచ్ఛ్వాస నిశ్వాసములు జరిగిన ఒక రోజుగా పరిగణించవలెను. యోగులు ఏకాంతవాసములో ప్రాణాయామాది ప్రక్రియలచే శ్వాసను బంధించి సమాధులలో నుందురు. అట్టివారి శ్వాస తక్కువగా ఖర్చు అగుటచే వారు ఎక్కువకాలము జీవించెదరు.

శిష్యుడు :- ఆత్మను తెలిసికొనుట యెట్లు ?

మహర్షి - ఆత్మ పంచకోశ వ్యతిరిక్తమైనది. పంచకోశముల నెరిగినగాని ఆత్మతత్త్వము బోధపడదు. కోశము అనగా కప్పునది. ఖడ్గమును ఒరకప్పినట్లును, చింతగుల్ల చింతపండును కప్పినట్లును ఆత్మను పంచకోశములు కప్పియుండును.

పంచకోశములు అనగా:- అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయకోశములని యైదువిధములు

1. అన్నమయ కోశము :- అన్నమువలన శుక్ల శోణితములచే గల్గునది. 1. పుట్టుట 2. ఉండుట 3. పెరుగుట 4. మార్పుచెందుట 5. క్షీణించుట 6. నశించుట

Scanned with CamScanner

అను లక్షణములు గలది అన్నమయకోశము. అదే స్థూల శరీరము. జననమునకంటె పూర్వమందును, మరణమునకు పరమందును లేదు. ఆత్మ మాతాపితృల సంయోగమువలన గలిగి లయమగుచున్నది. కనుక ఇది ఆత్మకాదు.

2. ప్రాణమయకోశము :- ప్రాణాపానసమానవ్యానో దానవాయువులును, నాగ, కూర్మ, కృకర, దేవదత్త, ధనుంజయులనెడు ఉపవాయువులు, వాక్పాణి పాదపాయూపస్థలనెడు కర్మేంద్రియములునుగూడి ప్రాణమయకోశ మన బడును. ఇది క్షుత్ పిపాసలతోను, రజోగుణ అహంకార ములతోను గూడియున్నందువలన ఇది ఆత్మకాదు.

3. మనోమయకోశము :- హంస స్వరూపమగు ప్రాణవాయువునందు మనస్సు నిల్వగా మనోమయ కోశ మాయెను. మనస్సును, జ్ఞానేంద్రియము లైదును, ఈ యారునుగూడి మనోమయకోశమాయెను. ఇందు కామ క్రోధ లోభ మోహ మదమాత్సర్యములు అను వికార ములు గలవు. కామక్రోధాది వృత్తులు ఒకప్పుడుండి ఒకప్పుడు లేకపోవుచున్నవి. కనుక ఇది ఆత్మకాదు. సుషు ప్తిలో జడమై పడియుండి జాగ్రిత్ స్వప్నావస్థలలో అహం కారముతో గూడుకొనియున్నది. కనుక ఇది ఆత్మకాదు.

4. విజ్ఞానమయకోశము :- ఆ మనస్సుచేత జ్ఞాన మెఱిగి ధ్యానమననాదివృత్తి కల్గినప్పుడే విజ్ఞానకోశము అని

చెప్పబడును. బుద్ధియును, త్వక్ చక్షుశ్శ్రోత్ర జిహ్వాఘ్రాణంబులనెడు జ్ఞానేంద్రియములైదును గూడి విజ్ఞానమయ కోశము అనబడును. ఈ కోశమందు విద్యామదమును, తద్వారా మహదహంకారమును గలవు. కనుక ఇది ఆత్మ కాదు. చిచ్ఛక్తితో గూడుకొనియుండు బుద్ధివృత్తి జాగ్రత్స్వప్నములయందు పరిణమించుచున్నందున ఇదిఆత్మకాదు

5. ఆనందమయకోశము :- అజ్ఞానమునందు పరమానందమును పొందితిని. అనియెడునదియే ఆనందమయ కోశము. మలినసత్వరజస్తమో గుణాత్మకమైన యవిద్యయే ఆనందమయకోశము. ప్రియము మోదము, ప్రమోదము, అనెడు వృత్తులతో గూడిన యజ్ఞానమే ప్రధానముగాగల యంతఃకరణమే ఆనందమయకోశము.

ప్రియము :- పదార్థమును జూచినమాత్రమున కల్గు సంతోషము.

మోదము :- తనకులభించినపిమ్మట గల్గినసంతోషము

ప్రమోదము:- అనుభవించినపిమ్మటగల్గినంతోషము

ఈకోశము ఘటమువలె జడమైనది. కనుక ఆత్మ కాదు. త్రాటినిజూచి పాము అని భయము పొందినవానికి విచారణ చేత భయముతీరి సంశయము రహితమైనటుల శ్రవణమనన నిదిధ్యాసలచేతను, నిత్యానిత్య వస్తువివేక విచారణచేతను, పంచకోశములు రహితమై సర్వసాక్షియగు ఆత్మ హర

న్మయ కోశమందున్నట్లు తోచబడును. అదియే నిర్గుణమైన ద్వితీయ రామనామతత్త్వ రహస్యము. అతడే ఆత్మారాముడు.

క॥ అది పరబ్రహ్మ ప్రతి
పాదకమత్యంత పరమపావనము సుమీ !
ఈ దివ్యమంత్రరాజము
మోదిత ధర్మార్థకామ మోక్షప్రదమున్॥

తే॥ రామపదవాచ్యు డాదినారాయణుండె
అతనికిని నాకు భేదమింతైనగలుగ
దద్వయబ్రహ్మమయుల మట్లగుటవలన
నింతి ! నాయందనేను రమింతు నపుడు॥

సీతారామాంజ । ఆ, 46, 48 ప.

ప్రశ్న :- గురుచక్రవర్తీ ! దేవతా సాక్షాత్కారమునకును, బ్రహ్మానుభూతికిని పంచభూతాత్మకమైన దేహమును పరిశుద్ధము చేసికొనవలసిన యావశ్యకత తెలుపగోరెదను.

మహర్షి :- వత్సా ! వినుము. ప్రాచీనకాలమునుండియు స్పర్శాస్పర్శ వివేకము ఆచరణలోనున్నది. శరీరమందు అయిదు కోశములున్నవని తెల్పితినిగదా !

1. అన్నమయకోశము :- అన్నమువలన వృద్ధినొంది క్షీణించునది.

Scanned with CamScanner

2. ప్రాణమయకోశము :- శరీరమునకు చలనము కల్గించునది.

3. మనోమయకోశము :- పంచప్రాణములకు సంచలనము కల్గించునది.

4. విజ్ఞానమయకోశము :- సత్ అసత్ అని నిశ్చయించి నడిపించునది. (బుద్ధి)

5. ఆనందమయకోశము :- పరమాత్మనుండి జీవాత్మను వేరుపరచి ద్వైతభావము కల్గించునది.

బుద్ధి తత్త్వమునకు పరముగా ఆత్మతత్త్వమున్నదని శాస్త్రము చెప్పుచున్నది.

శ్లో॥ ఇంద్రియాణి పరాణ్యాహుః
ఇంద్రియేభ్యః పరం మనః
మనసస్తు పరాబుద్ధిః ।
యో బుద్ధేః పరతస్తుసః ॥

గీత 3 అ 42 శ్లో॥

దేహమునకంటె కర్మేంద్రియములును, వానికంటె జ్ఞానేంద్రియములును, వానికంటె మనస్సును, మనస్సుకంటె బుద్ధియు, బుద్ధికంటె ఆత్మయు చైతన్యవంతమైనవి. పంచకోశములును అపవిత్రమగుటకు ప్రత్యేకముగా అయిదు కారణములు గలవు.

1. అపవిత్ర స్థూల పదార్థములద్వారా అన్నమయ కోశము అపవిత్రమైనచో దానికి మలము అనిపేరు.

2. ప్రాణమయ కోశమును అపవిత్రము చేయుదానికి వికారము అనిపేరు.

3. మనోమయ కోశమును అపవిత్రము చేయునది విక్షేపము అనిపేరు.

4. విజ్ఞానమయ కోశమును మలినపరచునది ఆవరణము అని పేరు.

5. ఆనందమయకోశమును అపవిత్రముచేయునది అస్మితము అనిపేరు.

[ ఈ దోషములకు శుద్ధులు ]

శవమునుముట్టుకొనినపుడు దేహము అపవిత్రమగును. మృతదేహమునుండి అన్యకోశములతో బాటు ప్రాణమయ కోశము లోకాంతరములకు వెళ్ళును. అచట ప్రాణమయ కోశము శూన్యమైయుండుటచే శవస్పర్శ చేయువానియొక్క ప్రాణశక్తిని శవము ఆకర్షించును. అందుచేతనే శవస్పర్శ చేసినవాడు స్నానము - అగ్నిస్పర్శ - సువర్ణస్పర్శ చేయుట చేతను, దేవతా దర్శనముచేతను, శుద్ధుడగును. అట్లే అపవిత్రమగు నేవస్తువును ముట్టుకొనినను స్థూల దేహమునకు దోషము తప్పక సంక్రమించును.

2. దేవాలయములలో విగ్రహములు స్థాపించినచోట ఏ పీఠముగలదో అది ప్రాణమయ కోశమునకు చిహ్నము. చేతనశక్తి వ్యాపకమై యుండుదానికి పీఠమనిపేరు. ఆ పీఠమందు దైవీశక్తి తాండవమాడుచుండును. ఏ పీఠమందు ఏగురుపరంపరాశక్తి తాండవించుచుండునో దానికి విరుద్ధమైన పరంపరాపూజలు సల్పిన దోషము సంభవించి నిత్యదేవత అప్రసన్నురాలగును.

3. మనోమయకోశము అపవిత్రమైనదనుటకు సూర్యచంద్రగ్రహణములే సాక్ష్యములు. "చంద్రమా మనసో జాతః" అను ప్రమాణముచే చంద్రునికిని మనస్సునకును సంబంధము గలదు. చంద్రుడు సూర్యుని ఛాయాబింబము. సూర్య చంద్రగ్రహణ సమయములయందు సూర్యచంద్రుల ప్రభావము మనస్సుపై ప్రసరించును. ఆమనో మాలిన్యమును స్నాన దాన జపాదులద్వారా పోగొట్టుకొనవలెను. జాతాశౌచ మృతాశౌచముల ద్వారా మనస్సు మలినమైనపుడు శాంతికర్మల ద్వారాను, శ్రాద్ధాదుల ద్వారాను ఆదోషముశాంతించును.

4. దుర్జన సాంగత్యమువలన విజ్ఞానమయకోశము అపవిత్రమగును. సజ్జన సాంగత్యముచే ఆదోషమువారించును.

5. ఆనందమయకోశము జీవభావమును వృద్ధినొందించుటచే నిష్కామ కర్మలచేతను, ఈశ్వరోపాసన, గురుభక్తి, జ్ఞానసముపార్జనల ద్వారా అస్మిత దోషమునశించును.

అందుచే మానవుడు భగవద్భక్తి, సత్సాంగత్యము, పవిత్రాహార విహారములు అలవరచుకొని నిత్యజీవితము సాగించుకొనవలెను.

ప్రశ్న :- గురుపుంగవా ! తాము నాకు బోధించిన శ్రీరామ ధ్యానమునకు ఆధ్యాత్మికార్థమేమి ?

శ్లో॥ కాలాంభోధరకాంతికాంతమనిశం వీరాసనాధ్యాసితం
ముద్రాం జ్ఞానమయీం దధానమపరం హస్తాంబుజం జానుని।
సీతాంపార్శ్వగతాం సరోరుహకరాం విద్యున్నిభాంరాఘవం।
పశ్యంతం ముకుటాంగదాది వివిధాకల్పోజ్జ్వలాంగంభజే॥

శ్రీరామచంద్రుడు నీలమేఘశ్యామసుందరుడై, వీరాసనాసీనుడై, జ్ఞానముద్ర చూపుచు, వామ హస్తమును వామజానువునందు చేర్చినట్లును, సీత ఎడమప్రక్క పద్మము చేతబట్టి మెఱపుతీగవలె ప్రకాశించుచున్నట్లును, వివిధాభరణములుదాల్చి సీతను చూచుచున్నట్లును, బోధించితిరి. ఇందలి నిర్గుణతత్త్వరహస్యమును వివరింపవేడెదను.

మహర్షి :- పరబ్రహ్మ తత్త్వము మంత్రపుష్పములలో "నీలతోయదమధ్యస్థాద్విద్యుల్లేఖేవభాస్వరా" అని చెప్పబడినది. ఆ తత్త్వమును దెల్పుటకే శ్రీరామచంద్ర ప్రభువు నీలమేఘ దేహము దాల్చెను. సీత విద్యున్నిభగా

చెప్పబడినది. సీత మెఱుపు తీగవలె ప్రకాశించుచున్నది. ఇచట జ్ఞానముద్ర అనగా అంగుష్ఠముపై తర్జని వ్రేలిని వాల్చి తక్కిన మూడు వ్రేళ్ళను చాపి చూపుట. అంగుష్ఠము పరమాత్మ సూచకము. తర్జని జీవసంజ్ఞ గలది. తక్కిన మూడు వ్రేళ్ళను సత్త్వరజస్తమో గుణములను దెల్పును. "నిస్త్రైగుణ్యోభవార్జున" అని గీతాచార్యుడు ప్రవచించి యుండెను. త్రిగుణములను అతిక్రమించిన బ్రహ్మానుభూతి కల్గును. జీవుడు పరమాత్మవైపు చేరినపుడు సత్త్వరజస్తమోగుణములు దూరమగును. చిటికెన వ్రేలు సత్త్వగుణసూచకము. అనామిక రజోగుణసూచకము. మధ్యమవ్రేలు తమోగుణ సూచకము. మానవులలో సహజముగా సత్త్వరజస్తమోగుణములు ఒకదానికంటె మఱియొకటి హెచ్చుగానుండును.

మఱియు సీత కుడిచేతితో తామరపువ్వు పట్టుకొని యున్నది. తామరపువ్వు నీటిలోను, బురదలోను పుట్టి నీటిని బురదను అంటదు. అట్లే రామోపాసన చేసి సిద్ధి పొందినవారికి తిరిగి జన్మయుండదు. సీత ప్రక్కన ఉండుట అనగా త్రిగుణాత్మకమైన మూలప్రకృతి నిర్గుణ పరమాత్మను ఆధారముగా చేసికొని సృష్టికార్యముల నడపుచుండును. రాముడు సాక్షిమాత్రుడే. సీత ఆంజనేయునికి శ్రీరామ తత్త్వమునిట్లు బోధించెను.

మ॥ సుమతీ! రాముడునిర్వికారమునదాశుద్ధంబు బుద్ధంబ చిం
త్యమును వాచ్యంబతులం బతీంద్రియము సత్తామాత్ర
మున్ స్వప్రకా!
శము, నిర్ద్వంద్వము నిర్వికల్పమజమున్ సత్సంవిదా
నందరూ
పమమూర్తంబజరంబు కేవలపరబ్రహ్మంబుచింతింపగన్॥

సీతారామాంజ 1 ఆ. 74 ప.

మూల ప్రకృతియగు సీత నిర్గుణ పరబ్రహ్మమును ఆధారముగా చేసికొని సృష్టికార్యముల నడపుచుండునని భావము. అందులకే వీరాసనస్థుడైన రాముడు తనవామాంకముపై నున్న సీతను చూచుటలోగల విశేషము. ప్రకృతిని విడిచి పురుషుడుగాని, పురుషుని విడిచి ప్రకృతిగాని యుండదు. ఆ రహస్యమును దెల్పుటకే శంకరుడు అర్ధనారీశ్వర రూపము దాల్చెను.

ప్రశ్న :- మహర్షి చంద్రా! సగుణోపాసన చేయునపుడు లమిత్యాది పంచపూజ చేయుదురుగదా! ఇందలి రహస్యమేమి?

మహర్షి :- ప్రపంచము పంచభూతాత్మకమైనది. మంత్రశాస్త్రజ్ఞులు భూతత్త్వమునకు లంబీజమును, ఆకాశతత్త్వమునకు హంబీజమును, వాయుతత్త్వమునకు యంబీజమును అగ్నితత్త్వమునకు రం బీజమును, జలతత్త్వ

మునకు వం బీజమును, సర్వతత్త్వ సముదాయమునకు సం బీజమును నిర్ణయించిరి.

జపమునకు ముందు ఇష్టదైవమునకు భూతత్త్వమైన గంధము సమర్పించిన పంచభూతములలో భూతత్త్వము లేనిదేయగును. అట్లే పంచభూతములలోని తన్మాత్రలు తీసివేసిన ఒక్క యాత్మారాముడే మిగులును. ఇదియే లమిత్యాది పంచపూజా రహస్యము.

ప్రశ్న :- గురురాజా. మన యిష్టదేవతకు నివేదనము చేయునపుడు నీరుచల్లి అమృతమస్తు, ఓం ప్రాణాయస్వాహా, ఓం అపానాయస్వాహా, ఓం వ్యానాయస్వాహా, ఓం ఉదానాయస్వాహా, ఓం సమానాయస్వాహా, ఓం సచేతసబ్రహ్మణేస్వాహా అని పంచవాయుస్మరణతో నైవేద్యము చేయుట యందలి బ్రహ్మతత్త్వ రహస్యమేమి ?

మహర్షి :- కుమారా ! వినుము. నైవేద్యము చేయునపుడు గాయత్రీ మంత్రముతో పదార్థముపై నీరుచల్లి "అమృతమస్తు" అని పంచప్రాణాహుతులిచ్చెదరు. గాయత్రీ మంత్రముతో మొదటగల ఓం భూః, భువః, సువః, అనునవి వ్యాహృతులు. తక్కిన మంత్రార్థమిది.

"తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్యధీమహి
ధియో యోనః ప్రచోదయాత్"

### పదవిభాగము

తత్ + సవితుః + వరేణ్యం + భర్గః + దేవస్య+ధీమహి + ధియః + యః + నః + ప్రచోదయాత్.

### అర్థము

యః = ఏ సూర్యభగవానుడు । నః+ మనయొక్క । ధియః + అంతఃకరణప్రవృత్తులను । ప్రచోదయాత్ = ప్రేరణచేయునో । తత్ = ఆ । సవితుః = సూర్యునియొక్క । వరేణ్యం = శ్రేష్ఠమైన । భర్గః = తేజస్సును, ధీమహి = ధ్యానించెదము । ఈ మంత్రములో నివేదన పదార్థము పవిత్రమగును. అమృతమస్తు = ఈ పదార్థము అమృతము అగుగాక ! మృతిలేని బ్రహ్మస్వరూపమగుగాక !

తరువాత శరీరక్షేత్రమందుగల పంచవాయువులకు స్వాహాచేర్చి నివేదనము చేయుదురు. స్వాహా పదము అగ్నిలో హోమము చేయునపుడు ఉపయోగించవలెను. శరీరక్షేత్రమందు పరమేశ్వరుడు వైశ్వానరాగ్ని రూపముతో శరీరమును నడపుచున్నాడు.

"అహం వైశ్వానరోభూత్వా ప్రాణినాం దేహమాశ్రితః । ప్రాణాపానసమాయుక్తో పచామ్యన్నం చతుర్విధం" గీత 15 అ. 14 శ్లో।

అని చెప్పుటకు కారణమిదియే. ప్రాణులు దేహము నాశ్రయించి ప్రాణాపానాది వాయువుల కూడికచే ఏర్పడిన

వైశ్వానరాగ్నినై భక్ష్య, భోజ్య, చోష్య, లేహ్య రూప మైన యాహారమును పచనము చేయుచున్నాను. అని గీతాచార్యుడే ప్రవచించెను శరీరమునకు చైతన్యశక్తి నిచ్చు పంచవాయువులలో ప్రాణవాయువునకును అపాన వాయువునకును ప్రాముఖ్యముగలదు. ప్రాణవాయువు హృదయస్థానమందుండి ఉచ్ఛ్వాసము కల్గించును అనగా గాలి లోనికి పీల్చునట్లు చేయును. అపానవాయువు నిశ్శ్వాసము కల్గించును. ఈ రెండు వాయువులును కలసి అగ్నిగా మారును. వ్యానవాయువు శరీరమంతటను వ్యాపించి ఇంద్రియాదులకు బలమునిచ్చును ఉదానవాయువు సుషుప్త్యవస్థయందు సకలేంద్రియములను ఉపసంహరించుకొని తనకు కారణమైన యజ్ఞానమందు లయించును జాగ్రదవస్థ యందు ఆయా యింద్రియములను ఆయాగోళకములయందు జరుపుచు మరణకాలమందు సకలేంద్రియములను గ్రహించుకొని లోకాంతరమునకు పోవును. ఇదికంఠస్థానమందుండును.

సమానవాయువు భక్ష్య, భోజ్య, లేహ్య, చోష్యము లనెడు నాల్గు విధములైన పదార్థములను పచనముచేసి శరీరమునకు పుష్టి నిచ్చుచుండును. ఇది నాభిస్థానమందుండును.

ఇందుకు ప్రమాణము :-

శ్లో॥ హృది ప్రాణో గుదేఽపానః సమానో నాభిసంస్థితః
ఉదానః కంఠదేశస్థో వ్యానస్సర్వశరీరగః ॥

[అమర నిఘంటువు]

Scanned with CamScanner

పిమ్మట సచేతనబ్రహ్మణేస్వాహా అని పరబ్రహ్మార్పణముగా నివేదనము చేయుదురు.

పంచప్రాణములు అధిదేవతలు చేయుపని.

1. ప్రాణవాయువు :- విశిష్టుడు అధిదేవత. ఈ దేవతచే ప్రేరేపించబడిన ప్రాణవాయువు ఉచ్ఛ్వాసమును చేయుచుండును.

2. అపానవాయువు :- విశ్వకర్త అధిష్ఠానదేవత. ఈ దేవతచే ప్రేరేపింపబడిన యపాన వాయువు నిశ్శ్వాసమును చేయుచుండును.

3. వ్యానవాయువు :- విశ్వయోని అధిష్ఠానదేవత ఈ దేవతచే ప్రేరేపించబడిన వ్యానవాయువు ఇంద్రియాదులకు బలమునిచ్చుచు శరీరమునుద్ధరించును.

4. ఉదానవాయువు :- అజుడు అధిష్ఠానదేవత ఈ దేవతచే ప్రేరేపించబడిన ఉదాన వాయువు పైన చెప్పిన వ్యాపారములనన్నింటిని చేయుచుండును.

5. సమానవాయువు :- జయుడు అధిష్ఠానదేవత. ఈ దేవతచే ప్రేరేపింపబడిన సమాన వాయువు అగ్నితో కూడుకొని ఆహారమును పచనముచేసి శరీరమునకు పుష్టినిచ్చును.

ఇది నివేదనము చేయుటలోని బ్రహ్మతత్త్వము.

Scanned with CamScanner

ప్రశ్న :- ముద్రలు బ్రహ్మానుభూతికి ఎట్లు ఉపకరించును ?

మహర్షి :- మోదయతి ఇతిముద్రా. ఆనందమును కలిగించు నది. కావున ముద్ర అను పేరు కలిగెను.

శ్లో॥ మోదనాత్ సర్వదేవానాం ।
ద్రావణాత్ పాపసంహతేః ।
తస్మాన్ముద్రేతి సాఖ్యాతా
సర్వకామార్థ సాధినీ ॥

సకల దేవతలను సంతోష పెట్టుటవలనను పాపరాశిని నాశము చేయుటవలనను ముద్ర అను పేరుకలిగెను.

1. ఖేచరి :- నేత్రములు మూసిగాని, మూయక గాని చిదాకాశమున చూపునిల్పిన ఖేచరీముద్ర యనబడును.

2. భూచరి :- గుర్వాజ్ఞ ప్రకారముగా కనులు కదలనీయక నాసికాగ్రమున చూపు నిల్పిన భూచరి యనబడును.

3 మధ్యలక్ష్యము :- అరమోడ్పు కనులు రెండును నాసికము మధ్య చక్కగా చూపునిల్పి ఆపైన నిటలము గాంచిన మధ్య ముద్రయనబడును.

4. షణ్ముఖీముద్ర - ముక్కు కనులు చెవులు మూసు కించే భ్రూమధ్యచూపు మనస్సు నిల్పి నాదబిందుకళలను ఆలించిన షణ్ముఖీముద్ర యనబడును.

5. శాంభవీముద్ర :- లోన చూపు బాహ్యమున పూర్ణలక్ష్యము గలిగి మనస్సును చలనముడిపి చిదాకాశ మున చూపు నిల్పిన శాంభవీముద్రి యనబడును.

పై వానిలో యోగులు తఱచుగా షణ్ముఖీముద్రను అభ్యసింతురు. ఈ ముద్రను షణ్ముఖుడగు కుమారస్వామి భూలోకమున కందించెను. ఈ ముద్రాభ్యాసము వలన బ్రహ్మజ్ఞానము, తత్త్వముల రహస్యములు తెలియును. అభ్యాసకాలములో మొదట తత్త్వములరంగులు కాన్పించును.

ఒకప్పుడు పృథివీతత్త్వ చిహ్నమైన పసుపుపచ్చని కాంతియును, ఒకప్పుడు జలతత్త్వమునకు చిహ్నమైన తెల్లనికాంతులును, ఒకప్పుడు అగ్నితత్త్వమునకు చిహ్న మైన యెర్రని కాంతులును, ఒకప్పుడు వాయుతత్త్వమునకు చిహ్నమైన నీలకాంతులును, ఒకప్పుడు ఆకాశతత్త్వము నకు చిహ్నమైన వివిధకాంతులును, కాన్పించును. ఈ ముద్రాభ్యాసకాలములో అంతర్ధ్వని వినిపించును. అదియే బ్రహ్మవాణి, ప్రణవనాదము.

శ్లో॥ అనాహతస్య శబ్దస్య
తస్యశబ్దస్య యో ధ్వనిః
ధ్వనేరంతర్గతం జ్యోతిః
జ్యోతిరంతర్గతం మనః
తన్మనోవిలయంయాతి
తద్విష్ణోః పరమం పదమ్॥

అనాహతశబ్దమునుండి జ్యోతి పుట్టును. మనస్సు ఆజ్యోతిలో లీనమగును. అట్లు లీనదశనొందిన స్థితికే విష్ణువుయొక్క పరమపదమనిపేరు.

[ఈ ముద్రాభ్యాస ఫలితములు]

1. పృథివీతత్త్వమును ధ్యానించుటచే దేహము తేలికయగును. హఠయోగి భూమిపైనుండి పైకిలేచును.

2. జలతత్త్వమును ధ్యానించుటచే ఆకలిదప్పికలు తగ్గును. నీటిలో మునిగియుండుశక్తి కల్గును.

3. అగ్నితత్త్వమునుధ్యానించుటచే అపరిమితమైన భోజనశక్తి కల్గును. ఎండ, అగ్నిభయములను తట్టుకొనును.

4. వాయుతత్త్వమును ధ్యానించుటచే త్రికాల జ్ఞానము కల్గును. అష్టసిద్ధులు కల్గును.

5. ఆకాశతత్త్వమును ధ్యానించుటచే అనేకా లభ్యశక్తులు కల్గును. ఈతత్త్వసాధన ఐహిక కార్యము లకు ఉపయోగించరాదు.

ఈ ముద్రలను అభ్యసించుటవలన నిర్గుణ తేజోరాశి దర్శనమును, ఆనందానుభూతియు కల్గును.

ప్రశ్న:- గురుదేవా! హంసతత్త్వము నిర్గుణముకదా! అది సిద్ధించినట్లు ఎట్లు తెలిసికొనవచ్చును? మరియు నిర్గుణానుభూతులు ఎట్లుండును?

మహర్షి :- హంసమంత్రమును గురూపదేశ ప్రకార ముగా జపించినచో మంత్రాధిష్ఠాన దేవతయగు హంస తెల్లని దేహముతోను, ఎగరిని ముక్కుతోను ఎర్రని కాళ్ళ తోను సాధకునికి దర్శనము కావలెను. అప్పుడు మంత్రము సిద్ధించినట్లు అగును. మరియు మనస్సు లీనదశచెందినపుడు స్వచ్ఛమైన తేజోరాశి ఒకప్పుడు స్వచ్ఛమైన వెన్నెలవలెను ఒకప్పుడు గులాబీరంగుగాను, ఒకప్పుడు నీలమైన తేజోరాశి గాను, అనుభూతి కల్గును. ఇట్లు అనుభూతులు కల్గినచో నిర్గుణోపాసన సిద్ధించినట్లు తలంపవలెను.

ప్రశ్న :- మహర్షిచంద్రా! మనస్సు అతి చంచల మైనదిగదా! ఇట్టి మనస్సుతో నిరతిశయానందానుభూతి ఎట్లు కల్గును?

మహర్షి :- శిష్యా! వినుము. సగుణారాధనలో కృతార్థుడైనపిదప నిర్గుణత్వము సిద్ధించును. సగుణారాధనకే దేవాలయములును, దేవతామందిరములును నిర్మింపబడినవి సగుణధ్యానము పరిపక్వమైనచో నిర్గుణ బ్రహ్మానుభూతులు గోచరమగుచుండును. దేహమునకును దేవాలయమునకును పోలికగలదు. బ్రహ్మానుభూతికి దేవాలయములతో పని యుండదు. ఆస్థితివచ్చువరకును దేవాలయములు అవస రము. దేహమే దేవాలయము జీవుడే దేవుడు. కావున పంచభూతాత్మకమైన దేహమును ఎల్లప్పుడును పరిశుద్ధ ముగా నుంచుకొనవలెను

ప్రశ్న :- గురువర్యా! దేహ దేవాలయములకు పోలిక యెట్లు జీవుడు దేవుడు ఎట్లగును ?

మహర్షి :- శ్లో॥ దేహో దేవాలయః ప్రోక్తః
సజీవః కేవలశ్శివః ।
తుషేణబద్ధో వ్రీహిస్స్యాత్
తుషాభావేన తండులః ॥

శ్లో॥ ఏవంబద్ధః తథాజీవః
కర్మనాశో సదాశివః ॥

మన యెదుట కాన్పించు దైవమందిరము దేహము యొక్క ప్రతినిధి. శరీరమందలి జీవుడు ఆలయమందలి దేవుడై వెలసెను. అయితే జీవుడు అజ్ఞాని దేవుడు పరిపూర్ణజ్ఞాని. జీవునియందు అజ్ఞానము తొలగించినయెడల జీవేశ్వరులకు భేదములేదు. అజ్ఞానములోనున్నపుడు జీవుడనియు, అజ్ఞానము తొలగిన దేవుడనియు తెలిసికొనవలెను

ఊకచే కప్పబడినపుడు ధాన్యమనియు, ఊకతీసివేసిన బియ్యమనియు నిత్య వ్యవహారములో చూచుచున్నాము. మాయాసంబంధము ఏర్పడినచోట అజ్ఞానివలె జీవుడై భాసించెను. మాయ తొలగినయెడల నిష్క్రియుడు, అయిన దేవుడగుచున్నాడు.

Scanned with CamScanner

[దేహ-దేవాలయములకు-పోలిక]

శ్లో॥ శీర్షం శిఖరమిత్యాహుః ; దేహముపై శిరస్సుగలదు. గుడిపై శిఖరముగలదు. ఆశిఖరము మానవుని శిరస్సు వంటిది

శ్లో॥ గర్భగేహం గళాంతరం : దేహమందలి కంఠము ఆలయమున గర్భగృహమైయున్నది.

శ్లో॥ మంటపం కుక్షిమిత్యాహుః : నరుని కుక్షి గుడియందలి మంటపముగ వ్యవహరింపబడెను.

శ్లో॥ ప్రాకారం జానుజంఘయోః : మోకాళ్ళు, పిక్కలు మొ॥నవి కోవెలయొక్క ప్రాకారముతో పోల్చబడినవి.

శ్లో॥ గోపురం పాదమిత్యాహుః ; నరునిపాదములు గుడికి ఎదుట గోపురముగ అమర్చబడెను.

శ్లో॥ జీవస్తు ధ్వజముచ్యతే : శరీరమందలి జీవాత్మ ఆలయమున ధ్వజస్తంభమై వెలసెను.

శ్లో॥ త్యజేదజ్ఞాన నిర్మాల్యం సోహంభావేన పూజయేత్. జీవుడు తనపైనున్న ఊకవంటి అజ్ఞానపు పొరను (మాయావరణము అను వస్త్రమును) సద్గురువు తొలగించినయెడల అతడే దేవుడగును.

(స్కందోపనిషత్.)

అందుచేతనే "ఇదం శరీరం కౌంతేయ క్షేత్రమిత్యభిధీయతే" అని గీతాచార్యుడు ప్రవచించెను.

ప్రశ్న :- బాహ్యకర్మలను విడిచి ఈ దేహమందే బ్రహ్మానుభూతి పొందుట యెట్లు ?

మహర్షి ! ఇంతవరకును సగుణోపాసన, నిర్గుణోపాసన విషయములు తెల్పితిని. విగ్రహారాధనలో ధ్యానాదులు క్రమక్రమముగా వృద్ధిపొంది నిర్గుణసాధనకు మార్గము చూపును. క్షర + అక్షర అతీతమైనది బ్రహ్మతత్త్వము అదియే శుద్ధ నిర్గుణ పరబ్రహ్మ తత్త్వము. ఆ బ్రహ్మానుభూతి గల్గుటకు సద్గురు సేవ, సద్గురుబోధ, ముఖ్యము. భగవంతుడు మనకు కాన్పించడు. కాని శిష్యబోధకై మానవదేహముతో వచ్చిన గురువును సేవించి గురూపదిష్ట ప్రకారము సాధనలు గావించినచో భగవద్దర్శనముకల్గును. భగవంతునికంటె గురువే గొప్పవాడు. సద్గురువు తన యాధ్యాత్మిక శక్తిని వీక్షణ, స్పర్శ, బోధనాదులచే శిష్యునిలో ప్రవేశపెట్టును.

శ్లో॥ యస్య దేవే పరాశక్తిః యథా దేవే తథా గురౌ ।

దేవునియందు ఎట్టి భక్తియుండునో గురువునందు అట్టిభావన యుండవలయును. ఆదికాలమున మహర్షులకు బ్రహ్మానుభూతి కల్గించుటకు శంకరుడే దక్షిణామూర్తి రూపమున అవతరించెను.

Scanned with CamScanner

శ్లో॥ చిత్రం వటతరోర్మూలే ।
వృద్ధాశ్శిష్యా గురుర్యువా ।
గురోస్తు మౌనవ్యాఖ్యానం ।
శిష్యాస్తు ఛిన్నసంశయాః ॥

వటతరుమూలమున శ్రీ దక్షిణామూర్తి జ్ఞానముద్ర దాల్చి మౌన వ్యాఖ్యానముతో బోధచేయునపుడు అనేక జన్మలచే వృద్ధులైన శిష్యులు సంశయరహితులైరి. మరియు నొక రహస్యము వినుము. బ్రాహ్మణులకు మాత్రమే బ్రహ్మజ్ఞానము కలదనియు తక్కినవారికి లేదనియు భావించ రాదు. నేను క్రైస్తవయోగులను, మహమ్మదీయ యోగులను, బైరాగులవలె కాన్పించు అవధూతలను డెబ్బది ఇద్దరిని దర్శించి వారి అనుగ్రహముపొంది ఆధ్యాత్మిక రహస్యములను సాధించితిని. సగుణ సిద్ధిగాని, నిర్గుణసిద్ధిగాని సాధనచేతనే సాధ్యమగును. బ్రహ్మానుభూతియు, సమాధి నిష్ఠయు గురుకటాక్షముచేతనే లభ్యమగును.

"వెదుక వెదుక దొరకు వేదాంతవేద్యుండు
వెదకువారి తానె వెదకుచుండు"

ఇది వేమనయోగి ప్రవచనము.

శ్లో॥ పూజాకోటి సమం స్తోత్రం స్తోత్రకోటి సమోజపః
జపకోటి సమం ధ్యానం ధ్యానకోటి సమోలయః ॥

శ్లో॥ గురోః కృపా ప్రసాదేన బ్రహ్మవిష్ణుమహేశ్వరాః
సామర్థ్యమగమన్ సర్వే సృష్టిస్థిత్యంత కర్మణి॥
స్కాంద పురాణమ్.

ఒక్క గురుసేవచేతనే క్షరాక్షర విలక్షణమైన బ్రహ్మతత్త్వము సిద్ధించును. కావున గురువును మానవమాత్రునిగా భావించరాదు. ఇంతవరకును నేను బోధించినది ఆత్మతత్త్వము. ఇది "శ్రీరామ రామరామ" అను మంత్రములోని ద్వితీయ రామనామ తత్త్వవిశేషము.

క॥ అది యాపోజ్యోతి యనం
గదలక ద్విదళమున దనరు కళయామీాద్య
మొదలిటి వెలుగు వెలుగున
ల్లదె యాత్మారామ తత్త్వమగు ననిలసుతా॥
సీతారామాంజనేయం. 1 ఆ. 155 ప.

ఆజ్ఞాచక్రమందు ప్రకాశించెడు మహాతేజస్సగు హిరణ్మయ మండలమే ఆత్మారామ తత్త్వము.

క॥ నిష్కారణము నిరీహము
నిష్కంపము నిష్క్రియంబు, నిష్కల్మషమున్
నిష్కళము నిష్కళంకము
నైష్కర్మ్య ప్రాప్య నిర్గుణబ్రహ్మముగున్॥
సీతారా. 2 ఆ. 7 ప.

Scanned with CamScanner

తే॥ ప్రేమమీరంగ శ్రీరామ రామరామ
యనుచు సతతంబు మత్స్వరూపానుభవము
జేయువారల దక్క నీ సీతమిగుల
నెట్టి వారల జిక్కుల బెట్టునఘ॥

సీతా. 3 అ 80 ప.

ఆంజనేయా! శ్రద్ధాభక్తులతో నిరంతరము శ్రీరామ రామరామ యని సచ్చిదానంద నిత్యనిర్మల స్వరూపము లనెడు పంచ చిహ్నములచే తెలియదగిన నా స్వరూపానుభవము తెలియనివారు ఎంతటి మహనీయులైనను వారిని సీత యను పేరుగల యీ మూల ప్రకృతి విశేషములగు భ్రమలతో తగిలించును.

మరియు పరబ్రహ్మమునకును, కూటస్థచైతన్యమునకును ఐక్యము కలుగజేసెడి జ్ఞానస్వరూపమైనదియు, చంద్ర చంద్రికలవలె నన్ను ఎప్పుడును ఎడబాయనిదియు, అనుగ్రహము కలదియు, అగు నీ సీతా పరమేశ్వరిని అనుకూలవతిగా జేసికొనుము. అట్లు చేసితివేని పవిత్రాత్మవైన నీవు శాశ్వతమైనట్టియు, పరిపూర్ణమైనట్టియు, బ్రహ్మానందానుభవము లభించును.

తే॥ అతత ప్రత్యగాత్ముడనైన నేను ।
బ్రహ్మరూపుడనని నా స్వభావమరసి ।
తెలియుటకునొప్పు మరియా తృతీయ రామ
నామము క్షరాక్షర విలక్షణంబునగుచు॥

సీతా॥ 3 ఆ. 87 ప.

అంతటను వ్యాపించియుండు కూటస్థుడనైన నేను సత్యజ్ఞానానంద స్వరూపుడనని నా యునికిని శోధించి తెలిసికొనుటకు ఆ మూడవ రామనామము వశించెడు భూతభౌతికములకంటెను, కూటస్థచైతన్యమునకంటెను వ్యతిరిక్తమగు అసిపదమై ప్రకాశించును.

తే॥ ప్రేమచే నిట్లు శ్రీరామ రామరామ ।
యనుచు నన్ను భజించు మహాత్ములకును ।
మిగుల నిత్యానపాయిని యగుచు యోగ
సిద్ధిగావించుచుండు నీ శ్రీ వధూటి॥

బ్రహ్మవిద్యాస్వరూపిణియగు సీతాదేవి అత్యంత ప్రీతిచేత పైన చెప్పినట్లు శ్రీరామ రామరామ యని కేవలాత్ముడనైన నన్ను సేవించు మహనీయుల నెప్పుడును విడువనిదియై వారలకు ఐక్యసిద్ధిని చేయుచుండును. ఈ తత్త్వమును శ్రీరామచంద్రుడు ఆంజనేయునికి బోధించెను. నేను చేయు శ్రీ రాజరాజేశ్వరీ తాంత్రికముగూడా సీతా పూజయే. శతకంఠ రావణాసురుని శ్రీరాముడును ఇతర

దేవతలును సంహరించలేనపుడు సీత పరాశక్తియై యుద్ధ భూమిలో నిలిచి ఆరాక్షస సంహారమునకు కారణమయ్యెను ఆ పరాశక్తిని శాంతింపచేయుటకు శ్రీరాముడే ఆ శక్తిని పూజించెను. అప్పుడే ఈరాజరాజేశ్వరీ తాంత్రికము పుట్టినది. శ్రీ చిదానందయోగిచెంత బమ్మెరపోతన సాధించిన శ్రీవిద్యలలితమే. అందుచేతనే పోతన తన పద్యములలో తరచుగా "లలిత మర్యాదుడైన ప్రహ్లాదుడధిప" "లలిత స్కంధము కృష్ణమూలము శుకాలాపాభిరామంబు" అని సీతాపరమేశ్వరిని లలితగా ఆరాధించెను. ఆదిశంకరాచార్య స్వామివారు స్థాపించిన అష్టాదశ పీఠములును పరాశక్తి ప్రధానమైనవే. కావున శిష్యుడు గురుసేవ మరువక బ్రహ్మవిద్యను సాధించవలెను. నేను ఆరాధించు దేవిని గాయత్రీ, సావిత్రీ, సరస్వతీ దేవతాత్మక బాలా త్రిపుర సుందరీ బ్రహ్మవిద్యా రాజరాజేశ్వరిగా పూజించుచుందును.

ప్రశ్న :- యోగిచక్రవర్తీ ! ప్రత్యగాత్మ పరమాత్మల నైక్యము చేయుటకును, బ్రహ్మానుభూతి నొందుటకును సాధనలెట్టివి ?

మహర్షి :- పుత్రా ! వినుము.

శ్లో॥ ఖమధ్యే కురుచాత్మానం ఆత్మ మధ్యేచఖం కురు
ఆత్మానంఖమయం కృత్వానకించిదపిచింతయేత్.

భగవదుత్తరంగీత 1 అధ్యా. 14 శ్లో॥

చిదాకాశమధ్యమందు జీవాత్మను, ఆత్మమధ్యమందు చిదాకాశమును నిలుపవలయును. అనగా జీవబ్రహ్మలకు అభిన్న సత్తాకమును భావింపవలయును. జీవాత్మను చిదాకాశమయముగాజేసి ఇతరమును కొంచెమైనను ఆలోచింపకూడదు.

ప్రశ్న :- సాలంబము అనిత్యమైనదిగదా ! నిరాలంబము శూన్యమైనదిగదా ! ధ్యానము ఎట్లు కుదురును ?

మహర్షి :- నాయనా! బ్రహ్మానుభూతి కల్గుటకు నాల్గు వేదములలో నాల్గు మహావాక్యములు గలవు.

1. ప్రజ్ఞానం బ్రహ్మ :- ఋగ్వేదోపనిషత్తు.
2. అహం బ్రహ్మాస్మి :- యజుర్వేదోపనిషత్తు.
3. తత్త్వమసిబ్రహ్మ :- సామవేదోపనిషత్తు.
4 అయమాత్మాబ్రహ్మ :- అధ్వర్వవేదోపనిషత్తు.

పై మహావాక్యములను అర్థానుభూతితో జపించిన నిష్కళంక బ్రహ్మానుభూతి కల్గును.

1. ప్రజ్ఞానం బ్రహ్మ :- అను వాక్యమునందు ప్రజ్ఞానమనెడి పదమునకు అర్ధము ఇట్లున్నది.

Scanned with CamScanner

శ్లో॥ యేనేక్షతే శృణోతీదం
జిఘ్రతి వ్యాకరోతిచ।
స్వాద్వస్వాదు విజానాతి
తత్ ప్రజ్ఞానమితీర్యతే॥

జీవుడు నేత్రములతో వేనిని చూచుచున్నాడో! చెవులతో వినుచున్నాడో! నాసికతో వాసన చూచుచున్నాడో! నాలుకచే మధురములను గ్రహించుచున్నాడో! దేనిచే మంచి చెడ్డలను తెలిసికొనుచున్నాడో అదియే ప్రజ్ఞానము.

శ్లో॥ చతుర్ముఖేంద్రదేవేషు।
మనుష్యాశ్వగవాదిషు।
చైతన్యమేకం బ్రహ్మాతః।
ప్రజ్ఞానం బ్రహ్మమయ్యపి॥

చతుర్ముఖుడు మొదలగు దేవతలయందును, మనుష్యాది జీవరాసులయందును, అనుస్యూతమై ఏచైతన్యము కలదో అదియే నాయందుండెడి ప్రజ్ఞానమనెడి చైతన్యము. అదియే బ్రహ్మస్వరూపము, చైతన్యము, ప్రజ్ఞానము, బ్రహ్మము, ఆత్మ అను పేర్లుమాత్రము వేరుగాని వస్తువు ఒక్కటియే. కాన నేనే బ్రహ్మమని నిశ్చయించుకొనుము.

Scanned with CamScanner

2. అహం బ్రహ్మాస్మి :- అర్థవివరణము.

శ్లో॥ పరిపూర్ణః పరాత్మాస్మిన్
దేహేవిద్యాధికారిణి ।
బుద్ధేస్సాక్షితయాస్థిత్వా
స్ఫురన్నహమితీర్యతే॥

పరమాత్మ భూతమైన చైతన్యమే అహంకారముతోఁ గూడుకొని "అహమ్" అని స్ఫురించుచున్నది. స్వతః తానై పరిపూర్ణమైన పరమాత్మ ఈ వాక్యమునందు బ్రహ్మమనెడు పదమునకు లక్ష్యార్థము బుద్ధికి సాక్షియై యుండెడి నేనే బ్రహ్మమైతిని. అస్మి అనెడు పదముచేత ఐక్యము ప్రతిపాదింపబడుచున్నది. కావున నీవు ఇటుల నిశ్చయించుకొనుము

3. తత్త్వమసి బ్రహ్మ :- అర్థవివరణము.

శ్లో॥ ఏకమేవాద్వితీయం స
న్నామరూపవివర్జితం ।
సృష్టేః పురాధునాప్యస్య
తాదృక్ త్వంతదితీర్యతే॥

సృష్టికి పూర్వమందు ఏకమై నామరూప రహితమై యే చిద్రూపుడైన యాత్మ యుండెనో ఆయాత్మకు నిప్పుడు

Scanned with CamScanner

స్థితిసమయమందును, ఉపదేశకాలమందును తత్ అను పదముచేతను నామ రూపరహితమైన చైతన్యముమాత్రమే తత్పదార్థమని చెప్పబడును.

వినునట్టి యధికారియొక్క దేహేంద్రియాదులకు అతీతమై సాక్షిభూతమైన చైతన్యమే త్వమ్ పదముచేత చెప్పబడుచున్నది. అసి యనెడు పదముచే ఐక్యము. ఆతత్పద లక్ష్యార్థమైన చైతన్యమే నీవు త్వంపదలక్ష్యార్థమైన నీవే ఆతత్పద లక్ష్యార్థము. కనుక అధికారివైన నీవు ఈ వాక్యార్థంబును అనుసంధానముచేయుము.

4. అయమాత్మాబ్రహ్మ :- అర్థవివరణము.

శ్లో॥ స్వప్రకాశ పరోక్షత్వం
అయమిత్యుక్తితోమతం
అలంకారాది దేహాంతాత్
ప్రత్యగాత్మేతి గీయతే॥

అయంఅనెడు పదముచేత స్వప్రకాశమై నిత్యాపరోక్షమై యుండునది యీ యాత్మయని చెప్పబడుచున్నది. అహంకారము మొదలుకొని స్థూలదేహపర్యంతంబును నాయహంకారము నాదేహంబని యెరుంగుచుండెడి చైతన్యమే ప్రత్యగాత్మ రూపము. జగదధిష్ఠానభూతమైన బ్రహ్మమే స్వప్రకాశమైన యాత్మ. నీవే సచ్చిదానంద స్వరూపుడవైన యాత్మస్వరూపుడవు.

[జీవన్ముక్తుని లక్షణము]

మ॥ అనపేక్షుండనమానుడై ధనికదీనాలాపముల్ వీనులన్
వినకే కర్మఠ దేహచేష్టలనొగిన్ వీక్షింపకే నిత్యమున్
దనుఁదాజూచుచుఁ బావనాత్మకసుఖార్థశ్రేణినత్యంత పా
వనముంగా నొనరించుచుం జెలగు జీవన్ముక్తుఁడానందుడై

సీ॥ ఒకవేళ తనయందు సకల ప్రపంచంబు
కల్పితంబనియెంచి కాంచినవ్వ।
నొకవేళ సర్వభూతోపాధి తతియందు
దనుజూచి మిగుల సంతసముజెందు।
నొకవేళ దేహాదు లొప్పుగా విహరింప
సర్వసాక్షినటంచు సంభ్రమించు।
నొకవేళ నన్యమించుక లేదొకండనే
నని నిర్వికల్ప సమాధినొందు।

తే॥ నతులవైరాగ్య బోధోపరతులగల్గు।
నతని మహిమలు గణుతించి యభినుతింప।
హరిహర హిరణ్యగర్భులకైన దరమె।
యపరిమిత సద్గుణనికాయ యాంజనేయ।

సీతారామా. 3 ఆ. 178, 179 ప.

## [ ఫలశ్రుతి ]

ఉత్సాహ :-

ఇదియె వేదశాస్త్రసారమిది యనంత సౌఖ్యదం
బిదియె రాజయోగశాస్త్రమిదియె బ్రహ్మవిద్య మ
ద్హృదయమిదియె దీని నిరతమెవ్వడేని భక్తితో
నదమలాత్ముడగుచు మిగుల జదువ వినిన వ్రాసినన్॥

సీతారామా. 3 ఆ. 188 ప.

శ్రీ శ్రీ శ్రీ స్వేచ్ఛానందనాథ దీక్షానామక వెంకట సుబ్రహ్మణ్య మహర్షి బోధామృత ప్రసాదలబ్ధ కవితా విశేష భారద్వాజసగోత్ర పవిత్ర కాత్యాయనసూత్ర లింగాల మంగమాంబా వెంకన్నశర్మ పుత్రి శ్రీరామచంద్ర బ్రహ్మానందనాథ దీక్షానామక లింగాల సూర్యనారాయణ

ప్రణీతంబైన శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి బోధామృత

నిర్గుణోపాసన గ్రంథము

సంపూర్ణము.

# హిందూ ధర్మ ప్రచార కేంద్రము

దువ్వ P. O, తణుకు తాలూకా, పశ్చిమగోదావరి జిల్లా.

లింగాల సూర్యనారాయణ రచనలు.

1. శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి చరిత్ర.
2. శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి బోధామృతము (సగుణోపాసన)
3. శ్రీరామదర్శనము

పై మూడు గ్రంథములను హైదరాబాదు ఎండోమెంట్సు కమీషనరువారు డి. 22-8-1977 సం॥రం తేదీని అప్రూవుచేయించి ఆంధ్రప్రదేశమందలి అన్ని దేవస్థాన గ్రంథాలయములకును ఆర్డర్లు ఇచ్చియున్నారు.

4. ముక్తికాంత చరిత్ర (మహేంద్రవాడలోగల శ్రీ రాజరాజేశ్వరీదేవి ప్రత్యక్ష మహిమలు తెలుపునది)
5. శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి పూజా విధానము.
6. శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి సుప్రభాతము.
7. శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి స్తవరాజము.
8. శ్రీ శంకరావతార శ్రీవిశ్వనాథావధూతస్వామి స్తుతి-మరియు సుబ్రహ్మణ్య మహర్షి దివ్యలీలాతరంగిణి.
9. శ్రీ విశ్వనాథావధూత పూజావిధానము. (పార్వతీ పరమేశ్వరుల దివ్యానుభూతుల నొందుటకు మార్గదర్శకము)

Scanned with CamScanner

10. నిర్గుణోపాసన (బ్రహ్మానుభూతితో సమాధి నొందుటకు 'చక్కని రాచబాట)

11. నిత్యప్రార్థన (అనుభూతులతో కూడినది)

12. శ్రీ సీతారామ సాక్షాత్కారము.

13. శ్రీ రాజరాజేశ్వరీ ప్రార్థన.

14. మా గురుదేవుడు (శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి విశిష్టత)

15. శ్రీ వేణుగోపాలస్వామి చరిత్ర.

16. శ్రీ నాగేశ్వరస్వామి చరిత్ర.

17. శ్రీ పార్వతీ స్తవరాజము

18. శ్రీ దానేశ్వరి అమ్మవారి చరిత్ర.

19. శ్రీ దానేశ్వరీ పూజావిధానము.

20. హిందువు - జగద్గురువు (హిందూమతము - ప్రత్యక్ష దైవము)

21. హిందువుల పునర్జన్మ సిద్ధాంతము. (సాక్ష్యాధారములతో నున్నది)


ఉత్తర ప్రత్యుత్తరములకు :

హిందూ ధర్మ ప్రచారక - ఉభయభాషాప్రవీణ

**లింగాల సూర్యనారాయణ,**

దేవస్థాన పండితుడు.

దువ్వ P. O.

పశ్చిమ గోదావరి జిల్లా,

Pin. 534 156.


Scanned with CamScanner